ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారం, సెప్టెంబర్ 21, 2012

13 వ శా. స. X సమావేశం, వాల్యూం -- VI నంబరు -- 4

శక సంవత్సరం – 1934, భాద్రపదం – 30

## FRIDAY, THE 21st SEPTEMBER, 2012

**13 L.A. X SESSION, VOL— VI No. - 4**

**30 - Bhadra, 1934 - S.E.**

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ పి. కిష్టా రెడ్డి |
| | | శ్రీ జి. వెంకట శేషు |
| | | శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు |
| | | శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి |
| | | శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి.గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణ రావు |
| | | శ్రీ జి. వెంకటకృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ హెచ్. ఎ. షఫీ |
| | | శ్రీ ఎం. విజయ రాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి. వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి. బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |

శ్రీ సూరజ్ బహదూర్

శ్రీ కె. రాజ్ కుమార్

శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి

శ్రీ ఎస్. రామ నరసింహం

శ్రీమతి టి. సత్యవేద కుమారి

శ్రీమతి ఎ. చంద్రభాగ

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## ( 13వ శాసన సభ )

## (10వ సమావేశం : నాల్గవ రోజు)

## శుక్రవారం, సెప్టెంబర్ 21, 2012

## సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం

    వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

2. సభా కార్యక్రమం

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానాలు (అనుబంధం-1)

4. సభా కార్యక్రమం

5. సభా సమక్షంలో ఉంచబడిన పత్రం

6. ప్రకటన

    నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమంపై సెంట్రల్ హాల్‌లో ' పవర్ పాయింట్ ప్రెజెంటేష

న్'

    గురించి

7. సంతాప ప్రతిపాదనలు

------------

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## శుక్రవారం , సెప్టెంబర్ 21వ తేది , 2012

....

ఉ.9.00

**(THE HOUSE ASSEMBLED AT 9.00 A.M., WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)**

....

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

MR.SPEAKER: I am in receipt of Adjournment Motions.

The First Adjournment Motion given notice of by Sri M. Narasimhulu Garu and others regarding the need to discuss the ceiling fixed by the Government for reimbursement of tuition fees in Junior Colleges is disallowed.

The Second Adjournment Motion given notice of by Sri Etala Rajender Garu and others and Sri E. Lakshminarayana Garu regarding the need to adopt a Resolution for formation of separate Telangana State is disallowed.

The Third Adjournment Motion given notice of by Smt. Sucharitha regarding the need to discuss the problems of farmers due to adverse seasonal conditions is disallowed.

The Fourth Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Garu and others regarding frequent postponement of elections to Local Bodies is disallowed.

The Fifth Adjournment Motion given notice of by Sri G.Mallesh Garu & others regarding the need to discuss shortage of power and its impact is disallowed.

The Sixth Adjournment Motion given notice of by Sri Julakati Ranga Reddy Garu regarding the need to discuss the service conditions of Guest Lecturers working in Ashram Schools is disallowed.

The Seventh & Final Adjournment Motion given notice of by Dr. Nagam Janardhan Reddy Garu regarding the need to discuss measures to prevent viral fevers especially in Telangana Region is disallowed.

All the Adjournment Motions are dis-allowed. Let us now go into Question Hour.

(వైఎస్ఆర్‌సిపి సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి – "రాష్ట్రానికి జ్వరం వచ్చింది", "రైతులకు వెంటనే పంట నష్ట పరిహారం చెల్లించాలి" , "నారూ లేదు – నీరూ లేదు", "ఇదేమి ప్రభుత్వం" అన్న ప్లకార్డులను సభలో ప్రదర్శించసాగారు)

جناب محمد وراثت رسول خاں (Sri Mohd.Virasat Rasool Khan): اسپیکر صاحب! لوکل باڈیز کے انتخابات حکومت کی جانب سے بار بار ملتوی کئے جا رہے ہیں۔ آپ حکومت سے بولئے کہ وہ انہیں بار بار ملتوی نہ کریں۔

(టిఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి "తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై వెంటనే శాసన సభలో తీర్మానం చేయాలి", "ఇమానం ఉంటే ప్రమానం మరువకండి తీర్మానంకై పట్టుబట్టండి" అని రాసివున్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ "జై తెలంగాణా", "అసెంబ్లీలో తెలంగాణాపై తీర్మానం ప్రవేశ పెట్టాలి" అని నినాదాలు చేయసాగారు)

ప్రశ్న నెం.11 (5557) సర్వశ్రీ కె.సూర్య నాగ సన్యాసి రాజు, జి.రామా నాయుడు, గాలి ముద్దుకృష్ణమ నాయుడు, వి.రామకృష్ణ బాబు, ఎస్.సోమా, ఎం.ఎల్.ఏ.లు.,

(అంతరాయం)

MR.SPEAKER: I request the Members to please go back to your seats.

(టిఆర్ఎస్ సభ్యులు "తెలంగాణా ఎంఎల్ఏలూ కలిసి రండి, తెలంగాణా మంత్రులూ కలిసి రండి, జై తెలంగాణా" అని నినాదాలు చేయసాగారు)

అందరూ కోరిన అంశాలపైన చర్చించుకుందాం. ప్రశ్నోత్తరాల సమయం తరువాత విద్యుత్ సమస్య పైన మనం చర్చించుకుందాం. Minister for Finance, on behalf of the Government, please make an appeal.

(అంతరాయం)

We are committed to take up Short Discussion. Why are you agitating? (వైస్ఆర్సిపి సభ్యుల నుద్దేశించి) దయచేసి కూర్చోండి.

(పిదప, వైస్ఆర్సిపి సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చున్నారు)

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి (ఆర్థిక శాఖా మంత్రి) : అధ్యక్షా, గడచిన నాలుగు రోజులుగా మనం శాసన సభ సమావేశాలను ఏర్పాటు చేసుకుని ఈ రాష్ట్రంలో ఉన్న సమస్యల పట్ల ప్రభుత్వం ఒక స్పష్టమైన ఆలోచన విధానాన్ని వెలిబుచ్చాలని మనం నిర్ణయం తీసుకోవడం జరిగింది. తమరి ఆధ్వర్యంలో జరిగిన బిఎసి సమావేశంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీతో సహా అన్ని రాజకీయ పార్టీలు కొన్ని సమస్యల పట్ల "మాకు అత్యవసరం, ఈ సమావేశాలు జరగాలి, ప్రజల యొక్క అవసరాలు గురించి మేము

మాట్లాడాలి" అని తమరి దగ్గర కూడా మాట్లాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. బిఎసిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు "రాష్ట్రంలో ఉన్న విద్యుత్ విషయాల పైన మాట్లాడాలి, విద్యార్థులకిచ్చే ఫీజు రీఇంబర్స్‌మెంటు గురించి మాట్లాడాలి, రైతుల విషయం మాట్లాడాలి, కరువు పరిస్థితులు, కొన్ని ప్రాంతాల్లో వస్తున్న విష జ్వరాల పైన చర్చించాలి" అన్నారు. అనేక సమస్యల పైన మాట్లాడతారని ప్రజలు కూడా ఎదురు చూస్తున్నారు. ఈ సమస్యల పట్ల సభలో ఏ విధంగా మాట్లాడతారు, ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుంది, మాకు ఏ విధంగా మేలు జరుగుతుంది అని రాష్ట్ర ప్రజానీకం ఇవాళ బయట నుంచి మన వైపు చూస్తూ ఉంటే, గడచిన నాలుగు రోజులుగా సభ ప్రతి నిత్యం వాయిదా పడటం, సమస్యల మీద చర్చించ లేకపోవడం చాలా బాధాకరం.

మేము(ప్రభుత్వం) మీకు గానీ, మీ ద్వారా సభలో ఉన్నటువంటి అన్ని పార్టీల నాయకులకు గానీ విజ్ఞప్తి చేశాం. ప్రభుత్వం ప్రతి విషయం పైన స్పందించడానికి సిద్ధంగా ఉంది. మీరు ఏ విషయం పైన చర్చ పెట్టినా ఆ విషయాన్ని మీరు అనుమతిస్తే మేము సమాధానం చెప్పడానికి గానీ, ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించడానికి గానీ, ఇంకా మెరుగైన ఫలితాలు ఈ రాష్ట్ర ప్రజలకు అందించడానికి సిద్ధంగా ఉన్నామని అనేక దఫాలు చెప్పాము. అయినా సభను నడవనీయకుండా అడ్డుపడటం భావ్యం కాదు. మన రాజకీయ అవసరాల కోసం, మన రాజకీయ పార్టీల మనుగడ కోసం ఇవాళ ఈ రాష్ట్ర ప్రజల యొక్క భవిష్యత్తును తాకట్టు పెట్టడం సరియైంది కాదు. అధ్యక్షా, బిఎసిలో ఏ రకమైన తీర్మానాలు చేసామో, బిఏసీలో తమరు ఏ నిర్ణయం తీసుకున్నారో, ఆ నిర్ణయానికనుగుణంగా సభను నడపండి. ఇవాళ విద్యుత్ మీద మాట్లాడతామన్నారు, ఫీజు రీఇంబర్స్‌మెంటు మీద మాట్లాడతామన్నారు, రైతుల సమస్యల పైన మాట్లాడతామన్నారు, విష జ్వరాల పైన మాట్లాడతామన్నారు, కరువు పరిస్థితుల పైన మాట్లాడతామన్నారు. ఏ చర్చకైనా ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దయచేసి మీరు అనుమతించండి. గౌరవ సభ్యులను మీరు ఆదేశించి వారిని కూర్చోమనండి. చర్చను ప్రారంభించమనండి. ఈ ప్రభుత్వం ప్రజల యొక్క మనుగడను కాపాడటానికి, ప్రజల అవసరాలను తీర్చడానికి సిద్ధంగా ఉందని మరొకసారి తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతూ సభను సజావుగా నడుపుకుందాం, చర్చించుకుందాం. ఇవాళ, రేపు రెండు రోజుల సమయం మాత్రమే మనకు మిగిలి ఉంది. ఇప్పటికే నాలుగు రోజుల సమయం వృధా అయింది. కనీసం ఈ రెండు రోజులైనా రాష్ట్ర ప్రజల యొక్క సమస్యలను చర్చించడానికి ముందుకు రావాలని గౌరవ సభ్యులందరికీ తమరి ద్వారా మరొక సారి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ.9.10

(‘‘ తెలంగాణా కోసం సంతకాలు కాదు... తీర్మానం కావాలి... సంతకాల సేకరణ వద్దు ... తీర్మానం ముద్దు.. జై తెలంగాణా.. జై జై తెలంగాణా... తెలంగాణా ఎమ్మెల్యేల్లారా స్పందించండి.’’.. అంటూ తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

MR. SPEAKER: This is not appropriate. Please resume your seats. దయచేసి సహకరించండి. చాలా సమయాన్ని మనం కోల్పోయాం. ఈ రెండు రోజులైనా చక్కగా మనం కొన్ని అంశాలపైన చర్చించుకుందాం. ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రి గారు చేసిన అప్పీల్‌ని దృష్టిలో పెట్టుకుని సహకరించమని కోరుతున్నాను. Please resume your seats.

(‘‘జై తెలంగాణా.. జై జై తెలంగాణా... తెలంగాణా ఎమ్మెల్యేల్లారా స్పందించండి.’’.. అంటూ పోడియం వద్ద నున్న తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: Now, the House is adjourned to meet again at 10-15 A.M.

**(The House then adjourned at 9-12 A.M. to meet again at 10.15 A.M.)**

ఉ.10.10

## (విరామానంతరం సభ తిరిగి ఉ.గం 10.18 లకు సమావేశమైనది, గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమం

(సభ ప్రారంభమైన వెంటనే టిఆర్ఎస్ పార్టీకి చెందిన సభ్యులు పోడియం వద్దకు చేరుకొని " తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు పై శాసన సభలో వెంటనే తీర్మానం చెయ్యాలి " అనే పేపర్ ప్లకార్డులను ప్రదర్శించసాగారు)

MR.SPEAKER: I request all the Members to please cooperate with the Chair in conducting the proceedings of the House in a smooth manner.

You must cooperate with the Chair. All the Members are eagerly looking forward to a meaningful debate on the prevailing power situation across the state.

(Interruptions)

MR.SPEAKER: I request the Members in the podium to resume their respective seats. **All the Questions are deemed to have been answered.**

Now Short Discussion on the power situation in the state.

(Interruptions)

You are all senior Members. Please cooperate with the Chair.

(Interruptions)

I am just reminding you that you are all senior Members. Let us go ahead with the business of the House.

(At this stage, Members of Telangana Rashtra Samithi, BJP and Independent Members from Telangana Region who are in the podium started raising the slogans that the Government must move a resolution in favour of statehood to Telangana Region. Repeatedly they have been raising the slogans)

I request the Members kindly to resume your respective seats.

(Interruptions)

Please wait for one minute.

ఉ.10.20

(INTERRUPTIONS)

MR.SPEAKER:Please go back to your seats. The Leader of the House would like to make an appeal to you.

(INTERRUPTIONS CONTINUED)

Rajender Garu, please call back your Members. The Leader of the House would like to make an appeal. Please call back your Members. I request the Members to please co-operate. Harish Rao Garu, you must co-operate with the Chair.

శ్రీ టి.హరీష్ రావు (సిద్ధిపేట): (పోడియం వద్ద నుండి) తప్పకుండా సహకరిస్తాం సార్. ఎప్పుడు తెలంగాణపై చర్చను చేపడతారో టైమ్ చెప్పండి. తప్పకుండా మేం సహకరిస్తాం. రేపు ఉదయం తెలంగాణ అంశాన్ని చర్చకు తీసుకుంటామని చెప్పండి సార్, తప్పకుండా మేం సహకరిస్తాం.

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు సర్వశ్రీ జోగు రామన్న, టి.రాజయ్య, నల్లాల ఓదెలు, గడ్డం అరవిందరెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, గంప గోవర్ధన్, సోమారపు సత్యనారాయణ తదితరులు "తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు ప్రత్యేక తీర్మానాన్ని శాసనసభలో ప్రవేశపెట్టాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ చేతబూని గౌరవ సభాపతి పోడియం వద్ద నిల్చొని నినాదాలు చేయసాగారు)

(భారతీయ జనతా పార్టీ సభ్యులు శ్రీ యెన్నం శ్రీనివాసరెడ్డి మరియు శ్రీ యెండల లక్ష్మీనారాయణ "తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు ప్రత్యేక తీర్మానాన్ని శాసనసభలో ప్రవేశపెట్టాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ చేతబూని గౌరవ సభాపతి పోడియం వద్ద నిల్చొని నినాదాలు చేయసాగారు)

(గౌరవ సభ్యులు డా.నాగం జనార్ధన్‌రెడ్డి "తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు ప్రత్యేక తీర్మానాన్ని శాసనసభలో ప్రవేశపెట్టాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ చేతబూని గౌరవ సభాపతి పోడియం వద్ద నిల్చొని నినాదాలు చేయసాగారు)

(తెలంగాణ రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

MR.SPEAKER: Please co-operate. All the Members are looking forward to a debate on the power situation prevailing in the State. విద్యుత్ సమస్యపైన చర్చిస్తారని సభ్యులందరు కూడా ఎదురుచూస్తున్నారు. Please co-operate.

శ్రీ టి.హరీష్ రావు: (పోడియం వద్ద నుండి) రేపు తెలంగాణ అంశాన్ని చర్చకు తీసుకుంటామని చెప్పండి, తప్పకుండా మా స్థానాలకు వెళ్లి కూర్చుంటాం.

MR.SPEAKER: Please go back to your seats. Let us go on with the business. Yes, I request you to co-operate. We shall take up the short discussion on power.

(తెలంగాణ రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

డా.నాగం జనార్ధన్‌రెడ్డి: (పోడియం వద్ద నుండి) హౌస్ నుండి తెలంగాణపై ఒక తీర్మానం చేస్తామని చెప్పండి, తప్పకుండా మేం సభ సజావుగా జరిగేందుకు సహకరిస్తాం.

MR.SPEAKER: Yes, you are all senior Members. Please co-operate. I am just reminding you that you are a senior Member. Please co-operate. Let us go on with the business of the House.

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి అంటూ పోడియం వద్ద నుంచి నినాదాల కొనసాగింపు)

Yes, please go back to your seats.

(అంతరాయం)

ఒక నిమిషమండి. యస్, హరీష్ రావు గారు, The Leader of the House would like to make an appeal. కాబట్టి మీరు దయచేసి మీ స్థానాల్లోకి వెళ్లి కూర్చోండి. Please go back to your seats. Harish Rao Garu, please go back to your seats. The Leader of the House would like to make an appeal. దయచేసి సహకరించండి. గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడతారండి. దయచేసి ఒక నిమిషం మీ స్థానాల్లోకి వెళ్లి కూర్చోండి. లక్ష్మీనారాయణ గారు దయచేసి సహకరించండి. వెళ్లి మీ స్థానంలో కూర్చోండి.

(భారతీయ జనతా పార్టీ సభ్యులు వారి వారి స్థానాల్లోకి వెళ్లి ఆసీనులైనారు)

(తెలంగాణపై తీర్మానం ప్రవేశపెట్టాలంటూ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుల నినాదాలు పోడియం వద్ద నుంచి కొనసాగింపు)

ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు. Please go back to your seats. The Leader of the House would like to make an appeal. Please go back to your seats. సభ సజావుగా జరగడం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా అప్పీల్ చేస్తారు. కాబట్టి దయచేసి మీరు మీ స్థానాల్లోకెళ్లి కూర్చోండి.

(నినాదాల కొనసాగింపుతో సభకు అంతరాయం)

Please go back to your seats. The Leader of the House would like to make an appeal to you. ఒకసారి మీరు మీ స్థానాల్లోకెళ్లి కూర్చోండి. Rajender Garu, please call back your Members. The Leader of the House would like to make an appeal. Please call back your Members.

(అంతరాయం)

ఇట్లైతే ఎట్లండి ? What is this? సభ సజావుగా జరగడానికి మనమందరం సహకరించుకుందామండి. గౌరవ ముఖ్యమంత్రి గారు మీ అందరికీ అప్పీల్ చేస్తానంటుంటే, మీరు అందుకు సహకరించకుంటే ఎట్లా?

(నినాదాల కొనసాగింపు)

This is very unfortunate. Please go back to your seats. Please try to co-operate. Rajender Garu, please call back your Members.

(‘‘తెలంగాణపై తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి, తెలంగాణపై ముఖ్యమంత్రి గారు స్పందించాలంటూ’’ పోడియం వద్ద నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుల నినాదాల కొనసాగింపు)

Let the Hon'ble Chief Minister make an appeal. Harish Rao Garu, let the Hon'ble Chief Minister make an appeal. గౌరవ ముఖ్యమంత్రి గారు ఏమి మాట్లాడతారో, మీరు వినండి. Please go back to your seats. When the Leader of the House is speaking, you must resume your seats. Please go back to your seats. గౌరవ ముఖ్యమంత్రి గారు స్పందిస్తారు. దయచేసి మీరు వెళ్లి కూర్చోండి. ఒక నిమిషం మీరు వినండి. గౌరవ ముఖ్యమంత్రి గారు ఏమి మాట్లాడతారో, వినండి. ముఖ్యమంత్రి గారే స్వయాన ఇంటర్‌వీన్ అవుతున్నారు. Please go back to your seats. Please call back your Members Rajender Garu. Let the Hon'ble Chief Minister appeal to all of you. Then you can decide what to do later. Let us give him an opportunity. ముందుగా ముఖ్యమంత్రి గారిని మాట్లాడేందుకు మనం అవకాశం ఇవ్వాలి కదా!

(నినాదాల కొనసాగింపు)

This is a helpless situation, absolutely helpless situation. అన్ని విధాలుగా సభ సజావుగా జరగడం కోసం ప్రయత్నిస్తున్నా కూడా మీరు అందుకు సహకరించడం లేదు. రాజేందర్ గారు సహకరించాలండి. Please call back your Members.

(నినాదాల కొనసాగింపు)

The House is adjourned for one hour.

(Then the House adjourned at 10.27 a.m.)

మ.12.30

**THE HOUSE RE-ASSEMBLED AT 12.32 P.M.**
**WITH THE HON’BLE SPEAKER IN THE CHAIR**

## సభా కార్యక్రమం

(Members belonging to the TRS Party rushed to the podium raising slogans)

MR.SPEAKER: I have only Condolence Motions. Please cooperate……. only Condolence Motions…

(Heeding to the request of the Hon’ble Speaker, Members belonging to the TRS party left the podium)

Paper included in the agenda is deemed to have been laid on the Table of the House:

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రం

1. A Copy of the Notifications issued in G.O.Ms.No.88, 89 and 201, Municipal Administration & Urban Development (TC.1) Department, dated 5th March, 2011 and 10th May, 2012, as required under Section 585 (3) of the Hyderabad Municipal Corporation Act, 1955.

MR.SPEAKER: I have an announcement to be made.

## ప్రకటన

## నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమంపై సెంట్రల్ హాల్‌లో

## ' పవర్ పాయింట్ ప్రెజెంటేషన్' గురించి

There will be power point presentation on Constituency Development Programme by Sri S.P.Tucker at 3.OO P.M., in the Central Hall of the Old Assembly Buildings.

I request all the Hon'ble Members to please attend the programme.
MR.SPEAKER: Now we will take up Condolence Motions.

# సంతాప ప్రతిపాదనలు

1. "ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ దొడ్డా బాలకోటి రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది."

శ్రీ దొడ్డా బాలకోటి రెడ్డి గారు **1989-94** సంవత్సరాల కాలంలో గుంటూరు జిల్లా సత్తెనపల్లి శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు **2012**వ సంవత్సరము జనవరి **30**వ తేదీన మరణించారు.

2. "ఆంధ్ర మరియు ఆంధ్రప్రదేశ్ శాసన సభల మాజీ సభ్యులు శ్రీ ఎస్.పి. చెంగల్రాయనాయుడు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది."

శ్రీ ఎస్.పి. చెంగల్రాయనాయుడు గారు **1955-62** సంవత్సరాల కాలంలో చిత్తూరు జిల్లా వేపంజేరి శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు **2012**వ సంవత్సరము జనవరి **31**వ తేదీన మరణించారు.

3. "ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ విఠల్‌రెడ్డిగారి వెంకట్రామ రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది."

శ్రీ విఠల్‌రెడ్డిగారి వెంకట్రామ రెడ్డి గారు **1962-67** సంవత్సరాల కాలంలో నిజామాబాద్ జిల్లా కామారెడ్డి శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు **2012**వ సంవత్సరము ఫిబ్రవరి **13**వ తేదీన మరణించారు.

4. "ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ జోగి మస్తానయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది."

శ్రీ జోగి మస్తానయ్య గారు **1983-84** సంవత్సరాల కాలంలో నెల్లూరు జిల్లా గూడూరు శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు **2012**వ సంవత్సరము ఫిబ్రవరి **27**వ తేదీన మరణించారు.

5. "ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ సి. కులశేఖర రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది."

శ్రీ సి. కులశేఖర రెడ్డి గారు **1962-67** సంవత్సరాల కాలంలో అనంతపురం జిల్లా తాడిపత్రి శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు **2012**వ సంవత్సరము మార్చి **4**వ తేదీన మరణించారు.

6. "ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ అంతారెడ్డి బాల్ రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది."

శ్రీ అంతారెడ్డి బాల్ రెడ్డి గారు 1978-83 సంవత్సరాల కాలంలో నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు **2012**వ సంవత్సరము ఏప్రిల్ **2**వ తేదీన మరణించారు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కొద్ది సేపు మౌనం పాటిద్దాం.

7. ఈ రోజు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆకస్మిక మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను మనకందరికి కలుగజేస్తున్నది. వారి సంతాప ప్రతిపాదన టేకప్ చేస్తాము

7. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 1915, సెప్టెంబరు 27న ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో జన్మించారు.

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర కాంగ్రెస్ అధ్వర్యంలో 1938 లో జరిగిన పౌర హక్కుల ఉద్యమం మొదటి బృందం సత్యాగ్రహంలో పాల్గొని పుత్లీబౌలి వద్ద అరెస్టయ్యారు. వందేమాతరం ఉద్యమంలోను వీరు చురుకైన పాత్ర పోషించారు.

1942 సంవత్సరములో క్విట్ ఇండియా ఉద్యమాన్ని హైదరాబాద్‌లో నడిపారు. రజాకార్ల రక్కసి మూకల నుంచి జాతీయ వాదులకు రక్షణ కల్పించడానికి, పాలకులకు వ్యతిరేకంగా పోరాడటానికి జంటనగరాలలోని వివిధ వాడలలో పౌర రక్షణ సంఘాలను స్థాపించి అధ్యక్షుని హోదాలో వాటిని సమన్వయ పరిచారు.

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మొదటి సారిగా 1952లో ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ నియోజకవర్గం నుండి శాసనసభ్యుడిగా ఎన్నికైనారు. 1957లో చినకొండూర్ నియోజకవర్గం నుండి ఎన్నికైనారు. రెండవ శాసనసభకు డిప్యూటీ స్పీకరుగా పని చేసిన

వీరు తదుపరి శ్రీ దామోదరం సంజీవయ్య మంత్రి వర్గంలో 1960, జనవరి 11 నుండి 1962, మార్చి 11వరకు చిన్న తరహా, కుటీర పరిశ్రమలు, అబ్కారీ శాఖ మంత్రిగా పనిచేశారు.

వీరు 1967, 1972 సంవత్సరాలలో నల్గొండ జిల్లా భువనగిరి నియోజకవర్గంనుండి శాసనసభకు ఎన్నికైనారు. వీరు డెప్యూటీ స్పీకర్ హోదాలో 1957-1958, 1959-1960 సంవత్సరములో అర్జీల, విశేషాధికారాల కమిటీల అధ్యక్షులుగా ఉన్నారు.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో 1967, మార్చి 6 నుండి 1969, జూలై 18 వరకు కార్మిక, సమాచార, ప్రజాసంబంధాలు, పర్యాటక శాఖ మంత్రిగా పనిచేశారు.

రాజకీయాలతో పాటే స్వాంఘిక ఉద్యమాలను ఏక కాలంలో నడిపిన సవ్యసాచి, అలుపెరుగని యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారు.

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారు 2012 వ సంవత్సరము సెప్టెంబరు 21 వ తేదీన మరణించారు.

మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ మనందరం కొద్ది సేపు మౌనం పాటిద్దాము.

( సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది )

డా. నాగం జనార్ధన రెడ్డి (నాగర్ కర్నూలు)ః ( తమ స్థానం నుండి ముందుకు వచ్చి ) మాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి. తెలంగాణా కోసం మంత్రి వర్గం నుండి రాజీనామా చేసిన ఏకైక మంత్రి వారు. కాబట్టి వారి గురించి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం): శ్రీ కలిదిండి రామచంద్రరాజు, మాజీ మంత్రి వర్యుల సంతాప ప్రతిపాదనను చదవ లేదు. వారిది చదవండి.

మిస్టర్ స్పీకర్ : ఆ సంతాప ప్రతి పాదన తెప్పించుకుంటాను. I will get that. I request the Members to please co-operate . We will move on to the short discussion on Power.

శ్రీ ఎర్రబెల్లి దయాకర రావు (పాలకుర్తి): ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి గురించి మాట్లాడ డానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : ఇది వరకు మాజీ సభ్యుల గురించి మాట్లాడ లేదు. అటువంటి ఆనవాయితీ లేదు. మనందరం కూడా సభ తరపు నుండి వారి కుటుంబానికి సంతాపాన్ని వ్యక్తపరచాము. వారికి నివాళులు అర్పించాము.

( అంతరాయం )

మ.12.40

MR.SPEAKER : Let us move into the short discussion on power. దయచేసి అర్థం చేసుకోండి. సభా సాంప్రదాయాలను పాటిద్దాం.

(అంతరాయం)

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు: (మైక్ లేకుండా) మీరు అందర్ని ఒకే గాటన కడితే ఎట్లా? ఆయన మాజీ మంత్రిగానూ, డెప్యూటీ స్పీకర్‌గానూ పని చేశారు.

(తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ మరియు తెలంగాణా రాష్ట్ర సమితి లకు చెందిన కొంత మంది శాసన సభ్యులు పోడియం వద్దకు వెళ్లారు.)

(అంతరాయం)

శ్రీ డా.నాగం జనార్ధనరెడ్డి : (మైక్ లేకుండా) అధ్యక్షా, మాకు మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి (కొడంగల్) : (మైక్ లేకుండా) స్వాతంత్ర్య సమరయోధునికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వండి.

(అంతరాయం)

MR.SPEAKER : Please go back to your seats. మన ప్రొసీజర్స్, కన్వెన్షన్స్ ప్రకారం మనం ఎప్పుడూ మన మాజీ శాసన సభ్యులకు ఈ సభ ద్వారా ఇలాగే సంతాపాన్ని తెలియజేస్తూ ఉంటాం. Let us not deviate. Please go back to your seats. We cannot deviate from the established procedure. Please co-operate. Let us move into the short discussion on power

(అంతరాయం)

శ్రీ డా.నాగం జనార్ధనరెడ్డి : (మైక్ లేకుండా) మాజీ శాసన సభ్యుల గురించి మనం ఎన్నో సందర్భాల్లో మాట్లాడాం.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు (శాసనసభా వ్యవహారాల శాఖామంత్రి): అధ్యక్షా, స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ గురించి తెలియని వారు ఉండరు. స్వాతంత్ర్య సమరయోధునిగా, ప్రత్యేకించి ఈ తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన ప్రధానమైన అంశంలో వారి పాత్రను ఎవరూ మర్చేపోరు. మీకు విషయం తెలియగానే వారి సంతాప తీర్మానాన్ని చదవడం జరిగింది. ఒక మంచి సాంప్రదాయానికి సంబంధించిన అంశంలో, మీరు చూపిన చొరవ విషయంలో, ఎవరికీ అభ్యంతరాలు లేవు. కానీ, మీరు చెప్పిన ప్రొసీజర్స్ ప్రకారం ఇక్కడున్న సభ్యులందరూ సహకరించాలి. వారు వారి గురించి గానీ, ఈ రాష్ట్రానికి సంబంధించి చేసిన సేవలు, ఈ ప్రాంతానికి సంబంధించి చేసిన సేవల గురించి మాట్లాడుకొనే అవకాశాన్ని రేపు గానీ, మరెప్పుడైనా గానీ వేరే నిబంధన ప్రకారం వస్తే బాగుంటుందన్నది మా అభిప్రాయం.

(అంతరాయం)

No, I am not disputing it. ఇప్పుడే మేము సెక్రెటరీ గార్ని కూడా అడగడం జరిగింది. 50, 60 సంవత్సరాల రాష్ట్ర శాసనసభ చరిత్రలో ......

(అంతరాయం)

నేను కాదు, అందరం కూడా వారు చేసిన సేవల విషయమై మాట్లాడాల్సిన అవసరం ఉంటుందనే, ఈ రోజు శాసన సభాపతి గారు కొండా లక్ష్మణ బాపూజీ గారి మరణ వార్త తెలియగానే నేడే ఈ సంతాప తీర్మాన ప్రతిపాదనను ప్రవేశ పెట్టారు. ఈ విషయంలో నేటి వరకు వస్తున్న సభా సాంప్రదాయాలకు అనుగుణంగా సభను సజావుగా ముందుకు తీసుకువెళ్లాల్సిన ప్రయత్నం మనందరం చేయాల్సిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER: Minister for Legislative Affairs has reiterated our conventions and practices of the House. కన్వెషన్స్ అండ్ ప్రాక్టీసెస్‌లో అదో భాగం. మీరంతా వెళ్లి కూర్చోండి. మీకు అవకాశం ఇస్తానని చెపుతున్నానుగా. I am talking to him, why are you getting so agitated కొద్ది సేపు ప్రశాంతంగా కూర్చోండి. It is an established convention and practice that in the case of demise of former Members, the House passes condolence motion, unanimously, offering its sympathy to their bereaved families. గతంలో కూడా ఈ విధంగానే జరిగింది. కొత్త సాంప్రదాయాలు తీసుకు వద్దామని మీరంతా కోరుకొంటుంటే,

(అంతరాయం)

ఈ రోజు నాకు వార్త తెలియగానే నేను ముఖ్యమంత్రి గారితో మాట్లాడి, ఆ ప్రతిపాదనను ఈరోజే మనం ప్రతిపాదిద్దామని కోరడం జరిగింది. ప్రభుత్వం తరపున కూడా అంగీకరించారు. Today itself we have passed a condolence motion.

(At this juncture the Hon'ble Members belonging to T.D.P. and T.R.S., went back to their seats)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఈ రోజు మీరు సంతాప తీర్మానాన్ని మూవ్ చేయడం అందరికీ ఆమోదయోగ్యం అని తెలియజేస్తున్నాను. మంత్రి గారు, మీరు చెప్పినట్లు 'కన్వెన్షన్ల ప్రకారంగా గానీ, ప్రొసీజర్ ప్రకారంగా గానీ మనం చేయకపోతే అది వేరే విషయం'. కానీ ఇదే శాసనసభలో ప్రిసిడెంట్స్ ఉన్నాయి. కన్వెన్షన్స్ ఉన్నాయి. సాంప్రదాయాలు ఉన్నాయి. ఎక్కడా మెంబర్స్ కాని వారి కండోలెన్సెస్ విషయాలను ఇక్కడ డిస్కస్ చేశాము. నేడు వారి పేర్లు చెపితే అది కాంట్రవర్సీ అవుతుంది. ఆ విషయాలు ఇప్పుడు మాట్లాడాల్సిన అవసరం లేదు. ఈ సభలో జయప్రకాష్ నారాయణ గారి విషయం కూడా చర్చించారు. ఆ విధంగా అందరూ మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ గారు కూడా స్వాతంత్ర్య సమరయోధులు. దేశం కోసం పోరాడారు. అనేక విధాలుగా ముందుకు పోయారు. వీరి సంతాప తీర్మానంపై ఈ రోజు చర్చించడంలో తప్పులేదన్నదే నా అభిప్రాయం. దయచేసి మీమ్మల్ని, సభానాయకుణ్ణి కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ విషయంలో అనవసరమైన పట్టుదలలకు పోకుండా, గతంలో చర్చించిన

సాంప్రదాయాలు ఉన్నాయి. కాబట్టి, వాటి ప్రకారం చర్చించవచ్చు. దయచేసి చర్చకు అనుమతించాల్సిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీధర్ బాబు : అధ్యక్షా, పెద్దలందరూ చెపుతున్నారు. ముఖ్యమంత్రి గారు కూడా ఒక అభిప్రాయాన్ని వెలిబుచ్చే విధంగా మనందరం అనుకొంటే తప్పకుండా అలాగే చేద్దాం. సాంప్రదాయాలకు సంబంధించిన ప్రధాన ధర్మాన్ని అనుసరించి జాతీయ స్థాయిలో ఉన్న నాయకుల విషయంలోనూ, మన రాష్ట్రానికి సంబంధించిన స్వాతంత్ర్య సమర యోధుడు, ఈ ప్రాంతానికి సంబంధించిన వ్యక్తిగా ఉన్న కొండా లక్ష్మణ బాపూజీ గారి గురించి మీ అనుమతితో రెండు మంచి మాటాలు ప్రస్తావించేందుకూ, సంతాపం తెలియజేసేందుకు అనుమతించాల్సిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER : Chandrababu Naidu garu.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, కొండా లక్ష్మణ్ బాపూజీ గారు నేడు చనిపోవడం చాలా బాధేస్తోంది. స్వాతంత్ర్య సమరయోధుడిగా అనేక సందర్భాల్లో అనేక విధాలుగా పోరాడిన వ్యక్తి ఆయన. కొండా లక్ష్మణ బాపూజీ గారు అదిలాబాద్ జిల్లాలోని వాంకిడిలో 1915, సెప్టెంబర్ 27వ తేదీన జన్మించారు. మరో ఆరు రోజుల్లో వారు జన్మ దినాన్ని జరుపుకోవాలని అనుకొన్నారు. ఈ రోజు ఉదయం మా సభ్యులు ఆయన్ని గుర్తు చేసుకొంటూ, 'బాపూజీ గారి పుట్టిన రోజున అందర్ని పిలవాలనుకొంటున్నట్లు, అందరూ తప్పకుండా రావాలని పిలుచుకొంటున్న తరుణంలో ఈ సంఘటన జరిగింది'. ఈ రోజు ఆయన అన్ని దిన చర్యలతోబాటు ఎక్సర్‌సైజులు కూడా చేసుకొన్నారు. తరువాత ఈ వార్త మనం విన్నాం. 'విధి'ని మనమెవరం కాదనలేం. ఆయనకు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఈయన ప్రముఖ పాత్ర పోషించారు. తెలంగాణా సాధన సమితిలో క్రియాశీలకంగా వ్యవహరించారు.

**మ.12.50**

1952లో నాన్ ముల్కీ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. మీరు చెప్పినట్లు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి డెప్యూటీ స్పీకర్‌గా రెండు సార్లు మంత్రిగా వ్యవహరించారు. ఈ విధంగా రాష్ట్రంలో ప్రజల కోసం ఎనలేని సేవలు అందించిన వ్యక్తి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు. అదేవిధంగా 1969లో మంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణా ఉద్యమంలో చురుకుగా పాల్గొనడం జరిగింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారు. బడుగు, బలహీన వర్గాలకు ఎనలేని కృషి చేసిన ఆయన చేనేతకారుల కుటుంబంలో పుట్టారు. అదేవిధంగా బలహీన వర్గాల కోసం, చేనేత కార్మికుల కోసం చాలా పెద్దయెత్తున పోరాటాలు చేయడంతో పాటు అనునిత్యం వారి అభ్యున్నతి

కోసం పోరాడిన వ్యక్తి. అదేవిధంగా బలహీన వర్గాల వారికి రాజ్యాధికారం దక్కాలన్నది ఆయన పట్టుదల. దాని కోసం ఆయన ఎప్పుడూ పోరాటాలు చేస్తూ వచ్చారు. తన ఆశయ సాధన కోసం ఆయన ఇటీవలె నవ తెలంగాణా ప్రజా పార్టీ పెట్టి తన ఆశయ సిద్ధి కోసం, ఆ పార్టీని ముందుకు తీసుకువెళ్లడం కోసం అనేక విధాలుగా కృషి చేశారు. అదేవిధంగా ఆయన ఇటీవల ఇండియా గేట్ వద్ద నుంచి పార్లమెంటు భవనం వరకు పాదయాత్ర చేసి తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు కోసం బిల్లు పెట్టమని కోరడం జరిగింది. అదేవిధంగా తెలంగాణా ఏర్పాటు కోసం సత్యాగ్రహాలు చేయడం, అనేక సద్భావనా సదస్సులు పెట్టడం జరిగింది. చాలా నిరాడంబరంగా జీవించిన వ్యక్తి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు. అదేవిధంగా అవినీతి రహిత భారత దేశం కోసం కలలు కన్న వ్యక్తి, పోరాడిన వ్యక్తి, పరితపించిన వ్యక్తి. అందరికీ ఆదర్శప్రాయుడు. ఎంతో అకుంఠిత దీక్ష కలిగిన దేశ భక్తుడు. అలాంటి వ్యక్తి ఈ రోజు చనిపోవడం దురదృష్టకరం. ఆయన మరణం ఈ ప్రాంతానికి, రాష్ట్రానికి, దేశానికి ఎనలేని లోటు. అందుకే ఆయన అంత్యక్రియలను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా ప్రజలు ఆయనను నిరంతం గుర్తుంచుకునేలా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఆయన ఆశయాలను ప్రజలు నిరంతరం శాశ్వతంగా జ్ఞాపకం వుంచుకునేలా ఆయన జ్ఞాపకార్థం ఒక మెమోరియల్‌ను కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మరొకసారి ఆయన మరణం పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్)ః అధ్యక్షా, వెనుకబడిన ప్రాంతమైన ఆదిలాబాద్ జిల్లాలో ఒక అణగారిన వర్గానికి చెందిన కుటుంబంలో పుట్టిన బిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు ఈ రోజున మరణించారన్న వార్త విని మేం అందరం దిగ్భ్రాంతికి గురయ్యాము. ఈ నెల 27వ తేదీన ఆయన పుట్టిన రోజును గొప్పగా జరపాలని, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగే ఉద్యమానికి మరొకసారి ప్రతిన పూనాలని, అణగారిన వర్గాల వారితో పాటుగా తెలంగాణా వాదులందరూ అందులో నిమగ్నమవ్వాలని ప్రయత్నాలు జరుగుతున్న సందర్భంలో ఈ వార్త రావడం మా అందరినీ కలచివేసింది. వారు ముందు నుంచీ ముక్కుసూటిగా వ్యవహరించిన వ్యక్తి.

రెండవది....... ఏ జాతిలో పుట్టారో ఆ జాతి హక్కుల కోసం, ఆ జాతి ప్రయోజనాల కోసం పోరాడిన వ్యక్తి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు. ఆ రోజున స్వాతంత్ర్యోద్యమ సమయంలో క్విట్ ఇండియా ఉద్యమంలో కాని, విదేశీ వస్తువుల బహిష్కారం, స్వదేశీ వస్తువుల వాడకం కోసం కాని నిర్వహించిన ఉద్యమాల సమయంలో కూడా చురుకుగా పాల్గొన్న వ్యక్తి. 1952 నుండి ఈ గడ్డ మీద వున్న ఉద్యోగాలు ఈ బిడ్డలకే దక్కాలి, ఇతరులకు చెందవద్దు కాబట్టి నాన్ ముల్కీ గో బ్యాక్ అని ఆనాడు

రాష్ట్రం ఏర్పడక ముందే ఉద్యమించిన వ్యక్తి. దానితో పాటుగా వారు మంత్రిగా వున్న సమయంలోనే 1969లో తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు నిమిత్తం నాకు పదవి కాదు ముఖ్యం, నాకు తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ముఖ్యం అని మంత్రి పదవిని గడ్డిపోచలాగా త్యజించిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ గారు. ఆనాటి నుంచి వారు మరల ఎప్పుడూ అధికారంలో లేరు. వారికిప్పుడు 97 ఏళ్లు. 11 సంవత్సరాల క్రితం తెలంగాణా రాష్ట్ర సమితి ఆవిర్భవించినప్పుడు వారు స్వయానా నా బ్రతుకే తెలంగాణా కోసం కాబట్టి నా ఇంటిని తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం కోసం వాడుకోమని తన ఇంటిని ఆఫీసుకోసం ఇచ్చి, తెలంగాణా ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఆశీర్వదించిన సందర్భాన్ని మరువలేము. ఆ రోజున ప్రభుత్వం ఇంటిలో నుండి వెళ్లగొట్టడమనేది వేరే విషయం. కాని నిన్నమొన్నటి వరకు అందరూ కలిసి ఐక్యంగా ఉద్యమించి తెలంగాణా రాష్ట్రం సాధించాలి, తెలంగాణా సాధించే వరకు నేను బతికి వుండి ఆ ఫలాలు అనుభవించాలని ఆశించిన గొప్ప వ్యక్తి. ఆ సాధన కోసం ప్రతిక్షణం అందరినీ ఐక్యం చేసే క్రమంలో వారు మా అందరికీ స్ఫూర్తి ప్రదాతగా మిగిలారు. చేనేతకారుల కులంలో పుట్టినందున ఆ కులం రుణం తీర్చుకోవాలని వారు మంత్రిగా వున్న సందర్భంలోచేనేత కార్మికుల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిన విషయం నా చిన్నతనంలో నాకు గుర్తుంది. వారి మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను. వారికి నివాళి అర్పించడమంటే వారు తెలంగాణా బిడ్డగా ఏ ఆశయం కోసం కలలు కన్నారో, ఏ ఆశయం కోసం పరితపించారో, వారి ఆశయ సిద్ధి కోసం మేమంతా పునరంకితమవుతూ వారికి నిజమైన నివాళి అర్పిస్తున్నామనితెలియజేస్తున్నాను. వారి జ్ఞాపకార్థం ఒక మంచి స్థలంలో వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, వారి మెమరీగా ప్రభుత్వం ఏదైనా ఒక మంచి కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను. వారి అంత్యక్రియలను కూడా ప్రభుత్వ పరంగా నిర్వహించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను వారు లేని లోటు తెలంగాణా ప్రజలకు తీరని లోటుగా నేను భావిస్తున్నాను.

శ్రీమతి వై.ఎస్.విజయమ్మ (పులివెందుల)ః అధ్యక్షా, కొండా లక్ష్మణ్ బాపూజీ గారు నిజానికి మనందరికీ ఆదర్శనీయమైన వ్యక్తి. అసలైన గాంధేయవాది. స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖంగా పాల్గొన్నారు. అన్ని ఉద్యమాల్లో కూడా పాల్గొనడం జరిగింది. నిజాం వ్యతిరేక తెలంగాణా సాయుధ పోరాటంలో కూడా పాల్గొన్నారు. వెనుకబడిన తరగతుల నుంచి వచ్చినా ఆయన అన్ని వర్గాల కోసం పోరాటం సల్పిన వ్యక్తి. మంచి పోరాట పటిమ కలిగిన వ్యక్తి. ఏదైనా పోరాటం చేయవలసివస్తే ఆయన నుంచి మనం నేర్చుకోవలసింది ఎంతో వుంది. ఆయనకు వచ్చిన పదవులన్నింటికి ఆయన వన్నె తెచ్చారు. ఆయన జ్ఞాపకార్థం ప్రభుత్వం ఏదైనా కార్యక్రమం చేపడితే బాగుంటుందని అనుకుంటున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ నా తరపున, వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరపున వారి కుటుంబానికి ఆదరణ, శాంతి సమాధానాలు కలగాలని ప్రార్థిస్తూ ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను.

శ్రీ వి.యాదగిరి రావు (మునుగోడు): అధ్యక్షా, ఈ రోజున కొండా లక్ష్మణ్ బాపూజీ గారు లేరు. వారు నాలుగు సార్లు శాసనసభ్యునిగా నిజాం వ్యతిరేక పోరాటంలోనూ, అదేవిధంగా హైదరాబాదులోరజాకార్ల అరాచకాలను ఎదుర్కోవడంలోనూ ముందుండి ప్రజలను నడిపించిన వ్యక్తి. వారు నల్గొండ జిల్లా నుండి రెండుసార్లు శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. నేను ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న మునుగోడు నియోజకవర్గం గతంలో పాత చినకొండూరు నియోజకవర్గంగా వున్నప్పుడు వారు శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వారు క్విట్ ఇండియా ఉద్యమంలో, నిజాం వ్యతిరేక పోరాటంలో కూడా పాల్గొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తాను మంత్రిగా వుండి కూడా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో ఆ మంత్రి పదవికి రాజీనామా ఇచ్చి పాల్గొనడం జరిగింది. దానితో ఆయన ఈ ప్రాంతంలో ఒక ఆదర్శమైన రాజకీయ నాయకునిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ రోజు వరకు కూడా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు కోసం ఢిల్లీలోని ఇండియా గేట్ దగ్గరనుండి ఆయన పాదయాత్ర చేసి, రిలే నిరాహార దీక్ష చేసి ఎంతో తపన పడ్డారు. వారు తన మొత్తం జీవితం అంతా ప్రజల కోసం, ముఖ్యంగా అణగారిన చేనేత వర్గాల ప్రజల కోసం కృషి చేశారు. ఈ రోజున నారాయణగూడలో చాలా బాగా నడుస్తున్న చేనేత హాస్టల్‌ను వారే స్థాపించారు. దాని నుండి వచ్చే డబ్బుతో భవిషత్తులో ప్రభుత్వం వారి జ్ఞాపకార్థం దానిని సద్వినియోగం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.00

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ (నిజామాబాదు-అర్బన్): అధ్యక్షా, ఉత్తర తెలంగాణాకు చెందిన వెనుకబడిన జిల్లాలో వాంకిడి గ్రామంలో జన్మించిన ముద్దుబిడ్డ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ. వారు పరమపదించడం అందరికీ దిగ్భ్రాంతిని కలుగచేసింది. ఆ మహనీయుడు తాను నమ్మిన ఆశయం కోసం చివరికంటా పోరాడిన వ్యక్తి. ఆయన నమ్మిన విలువలకు విలువ ఇచ్చి రాజీలేని పోరాటం చేసిన వ్యక్తి. ఆయన 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో ముందున్న మహనీయుడు, 1952లో నాన్ ముల్కీ ఉద్యమంలో పాల్గొన్న వ్యక్తి, 1969లో తెలంగాణా రాష్ట్రం కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన త్యాగశీలుడు. నిరంతరం బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన మహనీయుడు. తెలంగాణా రాష్ట్ర సాధన కోసం జరుగుతున్న ఉద్యమంలో వయోభారాన్ని లెక్క చేయక ఢిల్లీలో జరుగుతున్న ఉద్యమంలో పాల్గొన్న వ్యక్తి. ఆయన తన చివరి శ్వాస విడువకుండా తన కళ్లతో తెలంగాణా రాష్ట్ర ఏర్పాటును చూడాలని కాంక్షించిన వ్యక్తి. ఆయన అందరికీ స్ఫూర్తి ప్రదాత. పాతతరానికి, నవతరానికి వారధిగా నిలిచిన అరుదైన వ్యక్తి. ఆ మహనీయుని విగ్రహాన్ని ప్రధాన కేంద్రంలో రాజధానిలో స్థాపించాలని, ఆయన స్మారకార్థం ప్రతి సంవత్సరం కార్యక్రమాలు తీసుకునేలా చేసేలా నిర్ణయం

తీసుకోవాలని కోరుతున్నాను. ఆ వ్యక్తి అంత్యక్రియలు అధికారికంగా ప్రభుత్వం నిర్వహించాలని తెలియచేస్తూ , నా ప్రగాఢమైన సంతాపాన్ని తెలియ చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ)ః అధ్యక్షా, కొండా లక్ష్మణ్ బాపూజీగారు మా జిల్లాలో శాసనసభ్యులుగా రెండు సార్లు ఎన్నిక కావడం జరిగింది. వారు మా మామగారికి చాలా దగ్గరి మిత్రులు, మా మామగారు ఆయన గురించి ఎప్పుడూ చెప్పేవారు. ఆయన జీవిత చరిత్ర మొత్తం చూస్తే, ఒక ఉద్యమకారుడిగా త్యాగాలమయంగా సాగింది. ప్రజలకు మేలు జరగాలని కోరుకున్న నాయకుడిగా గుర్తింపు, గౌరవం ఉన్న వ్యక్తి. ఆనాడు గాంధీగారు నడిపిన స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయనను స్ఫూర్తిగా తీసుకొని కీలక పాత్ర పోషించాడు. అదేవిధంగా తెలంగాణా ప్రాంతంలో నిజాం నిరంకుశ వ్యతిరేక పాలనలో జరిగిన ఉద్యమంలో కూడా ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొని ఆ ప్రాంతంలో పనిచేయడం జరిగింది. ఆయన పదవుల గురించి, సంపాదన గురించి ఆలోచించకుండా బడుగు బలహీన వర్గాలకు, పేద వర్గాలకు న్యాయం జరగాలని దోపిడీ సమాజం పోవాలని, అందరికీ న్యాయం జరిగే సమాజం రావాలని నిరంతరం పని చేసిన నాయకుడు. అలాంటి నాయకులను నేటితరం ఆదర్శంగా తీసుకోవలసిన అవసరం ఉంది. ఆయన చనిపోయేవరకు ఒక శక్తిగా ఒక ఉద్యమకారుడిగా , ఉద్యమ నాయకుడిగా కృషి చేస్తూ చనిపోవడం జరిగింది. ఆయన లేని లోటు రాష్ట్రానికి తీరని లోటు. ఆయన భౌతికంగా లేకపోయినా, అటువంటి నాయకుల చరిత్రను ఆదర్శంగా, మార్గదర్శకంగా తీసుకొని వారి మార్గంలో నడచుకోవడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని తెలియ చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢమైన సానుబూతిని తెలియచేస్తున్నాను. ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు కాబట్టి శాసనసభకు నాలుగుసార్లు ఎన్నికయ్యారు కాబట్టి వారి అంత్యక్రియలు ప్రభుత్వ లాంచనాలతో చేస్తే బాగుంటుందని ఆలోచన చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఆయన విగ్రహం హైదరాబాదులో ఎక్కడో ఒక చోట ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ (రవాణా శాఖామంత్రి)ః అధ్యక్షా, కొండా లక్ష్మణ్ బాపూజీగారు స్వాతంత్ర్య సమరయోధులు. ఈ రోజు ఉదయం ఆయన అకాల మరణం చెందారని తెలిసి చాలా దిగ్భ్రాంతి చెందాము. వారు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎన్నో సంఘటననలో పాల్గొనడమే కాకుండా మన రాష్ట్రానికి సంబంధించి బడుగు, బలహీన వర్గాలకు ఒక ఆశాజ్యోతిగా, దిక్సూచిగా ఉంటూ ప్రతి ఉద్యమంలో పాల్గొన్న సందర్భాలను ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. అంతేకాక వారు ఈ రాష్ట్ర రాజకీయాలలో శాసనసభకు డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా ఎన్నో సేవలు అందించిన వ్యక్తి. వారు నమ్మిన ఆశయం కోసం తెలంగాణా రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన విషయం మనందరికీ తెలిసిందే. ఆయన ఏ విషయం నమ్ముతారో, ఏ విషయం పది మందికి పనికి వస్తుందని అనుకుంటారో దాని మీద ధృడ నిశ్చయంతో కార్యక్రమాలు చేసే వ్యక్తి. ఈ మధ్యకాలంలో

వారిని నేను రెండు మూడు సార్లు కలవడం జరిగింది. వారు పడే తపన, వారు చెప్పే మాటలు మనకు ఎప్పుడూ నిజ జీవితంలో వాస్తవంగా ఉంటాయని అభిప్రాయపడుతున్నాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని సభ ద్వారా వ్యక్తిగతంగా, కాంగ్రెస్ పార్టీ పక్షాన తెలియచేస్తున్నాను. మీరు ఇచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు.

శ్రీ ఇ. దయాకర్‌రావుః అధ్యక్షా, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీగారు చనిపోవడం చాలా దురదృష్టకరము. ఈ రోజు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి వారికి అసెంబ్లీ ద్వారా సంతాపం ప్రకటిస్తే తెలంగాణా వారి మనోభావాలు కాపాడినట్లు అవుతుందని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఆ విధంగా తీర్మానం ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. వారు నాకు ఎంతో సన్నిహితులు. చేనేత కార్మికులను పైకి తీసుకురావాలని, వెనుకబడిన కులాలను పైకి తీసుకురావాలని తాపత్రయం ఉన్న వ్యక్తి. 1969లో వారు రాజీనామా చేశారు. మంత్రి పదవిని కూడా లెక్క చేయలేదు. నాలుగుసార్లు ఎమ్.ఎల్.ఎ. అయ్యారు, డిప్యూటీ స్పీకర్‌గా పని చేశారు. క్యాబినెట్ మంత్రిగా ఉంటూ మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి. తెలంగాణా వస్తేనే మరల శాసనసభలో అడుగుపెడతానని పట్టుపట్టి ఏ పదవీ తీసుకోకుండా పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి.

ఉ.1.10

ఆయన మళ్లీ ఎం.ఎల్.ఏగా, ఎం.పిగా పోటీ చేసినా గెలుస్తారు. ప్రత్యేక తెలంగాణా వచ్చిన తరువాత తెలంగాణా అసెంబ్లీలో అడుగు పెడతానని ఇప్పటివరకూ ఏ పదవీ తీసుకోకుండా త్యాగం చేసిన వ్యక్తి. ఆయన తెలంగాణా ప్రాంత వ్యక్తే కాదు, మరో గాంధి. ఎవరినీ నొప్పించకూడదని, ఉద్యమం చేస్తే, గాంధీ గారిని స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పిన వ్యక్తి. ఎవరైనా తెలంగాణాను కించపరచే ప్రయత్నం చేస్తే, వాళ్లను తన ఇంటికి పిలిచి తెలంగాణా అవసరాన్ని విశదీకరించిన వ్యక్తి. చాలా మందికి స్వయంగా ఆయన ఫోన్ చేసి, ఇంటికి పిలిచి భోజనం పెట్టిన వ్యక్తి. మనం తగాదాలు పెట్టుకోవద్దు, ఒకరినొకరు రెచ్చగొట్టుకునే ప్రయత్నం చేయవద్దు, శాంతియుతంగా తెలంగాణాను సాధించుకోవాలని చెప్పిన వ్యక్తి. వాళ్లను నొప్పించొద్దు. వాళ్లను నొప్పిస్తే మనం ఇబ్బంది పడతాము అని మంచిని నేర్పిన వ్యక్తి. మా నాయకుడు చెప్పినట్లుగా ఆయన గుర్తుగా ఒక విగ్రహాన్ని హైదరాబాద్‌లో స్థాపించాలని అదే విధంగా వారిని ఎప్పటికీ గుర్తుపెట్టుకునే విధంగా ఒక కార్యక్రమం చేయమని కోరుతున్నాను. చేనేత కార్మికులంటే ఆయనకు ప్రేమ. చేనేత కార్మికులకు సంబంధించి ప్రభుత్వం శ్రద్ధ చూపించాలని కోరుతున్నాను. ఆయనకి ప్రభుత్వ లాంఛనాలతో కార్యక్రమాలను నిర్వహించాలని కోరుతున్నాను. పద్మశాలి భవనాన్ని ఆయనే కట్టించారు. దాతల దగ్గర నుండి నిధులను సేకరించి చేనేత కార్మికుల పిల్లలను చదివించే కార్యక్రమం చేస్తున్నారు. ప్రభుత్వ పరంగా ఆ కార్యక్రమాన్ని చేయాలని

ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆయన నిన్న నాకు ఫోన్ చేశారు. 27 వ తేదీన నా పుట్టిన రోజు ఉంది, నేను అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను పిలుస్తాను, ఆ రోజు అందరూ వస్తారు, అందరూ కలిసి ఒకే వేదిక మీద పోరాటం చేద్దాము, రాజకీయాలను పక్కన పెడదాము, జెండాలను పక్కన పెడదాము, తెలంగాణా జెండాకి సంబంధించి మనం శాంతియుతంగా ఉద్యమం చేద్దాము అని అన్నారు. ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా పోరాటం చేద్దామని ఫోన్‌లో చెప్పారు. వారి పుట్టిన రోజున అందరినీ కలపాలని ఆలోచించిన వ్యక్తి. ఆయన ఎవరికీ వ్యతిరేకం కాదు. తెలంగాణాని శాంతియుతంగా సాధించుకోవాలి అని చెప్పేవారు. వారిని గుర్తుపెట్టుకోవాలంటే, కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చి ప్రత్యేక తెలంగాణా ప్రకటిస్తే కొండా లక్ష్మణ్ బాపూజీ గారికి సరైన నివాళి అర్పించినట్లు అవుతుందని నేను ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్రం త్వరగా తెలంగాణా ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గారికి పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, కురువృద్ధులు, ఆరు రోజులలో అంటే 27 వ తేదీన 98 వ జన్మదినోత్సవాన్ని జరుపుకోవాలని తెలంగాణా ప్రజలు ఆకాంక్షిస్తున్న తరుణంలో ఆకస్మికంగా వారు చనిపోవడం బాధను కలిగించింది. నాకు విద్యార్థి దశలోనే 1969 సంవత్సరంలో వారితో కలిసి ఉద్యమం చేసే అవకాశం లభించింది. ఆనాడు వారి ఇంటి దగ్గర ఎన్నో సమావేశాలు నిత్యం జరుగుతూ ఉండేవి. నిజంగా చెప్పాలంటే, తెలంగాణా లక్ష్యంగా ఆయన ఆనాటి నుండి ఈనాటి వరకు ఎంతో తపనతో ఉద్యమాలు చేస్తున్నారు. మేము 2011 జూలైలో తెలంగాణాలో ఉండే వాళ్లమంతా ఐక్యం కావాలని దీక్షా కార్యక్రమం తలపెడితే, దానికి నేను వచ్చి ప్రారంభిస్తాను జనార్ధన్ అని చెప్పి ఆ రోజు వచ్చి, మమ్మల్ని ఆశీర్వదించి, ఐక్యంగా పోరాడమని మాకు స్ఫూర్తినిచ్చిన మహనీయుడు. పదవులను వదులుకునేందుకు ఏ రాజకీయ నాయకుడు సిద్ధంగా లేని సమయంలో, 1969 సంవత్సరంలో జూలై మాసంలో ఆనాడున్న ప్రభుత్వం తుపాకి గుళ్లతో యువకులను, విద్యార్థులను బలి చేసిన సందర్భంలో ఈ కేబినెట్‌లో నేను కొనసాగను, ఇంత అరాచకంగా, ఈ విధంగా తెలంగాణా ఉద్యమంలో భాగంగా విద్యార్థులను, యువకులను కాల్చి చంపడాన్ని నిరసిస్తూ జూలై 28, 1969 లో ఆయన తన పదవికి రాజీనామా చేసిన త్యాగశీలి. ఆయన నిస్వార్థంతో పనిచేశారు. ప్రభుత్వం ఇచ్చిన క్వార్టర్‌లో ఆయన నివసిస్తున్నారు. నిస్వార్థంగా సేవలు చేశానని ఆయన పలుమార్లు చెప్పిన వ్యక్తి. ఆయన తుది శ్వాస వరకూ తెలంగాణానే కోరుకున్నారు. మీరెందుకు ఈ వయసులో ఢిల్లీ వెళ్లి దీక్ష చేపడుతున్నారు, ఎందుకు ఈ పాదయాత్ర చేస్తున్నారని అడిగాను. 97 సంవత్సరాల వయసులో అకుంఠిత దీక్షతో ఈ కార్యక్రమాన్ని ఆయన చేపట్టడం జరిగింది. అటువంటి తెలంగాణా కురువృద్ధుడిని కోల్పోయిన రోజు ఇది. చాలా బాధగా ఉంది. అధికార లాంఛనాలతో ఆయనకి కార్యక్రమాన్ని నిర్వహించాలి. ఆయన మాజీ మంత్రివర్యులు. ట్యాంక్ బండ్ మీద ఆయన విగ్రహాన్ని పెడతారా లేక వేరే ప్రాంతంలో పెడతారా మీరు ఆలోచించమని ముఖ్యమంత్రి గారికి సవినయంగా మనవిచేస్తున్నాను.

ప్రముఖ స్థానంలో వారి విగ్రహావిష్కరణను చేయాలని నేను కోరుతున్నాను. అదే విధంగా చాలా మంది పేర్లతో మెమోరియల్స్‌ని ఏర్పాటు చేశారు. తెలంగాణా ప్రాంత నాయకులకు ఇలాంటి మెమోరియల్స్ చాలా తక్కువగా ఉన్నాయి. వారి పేరు మీద ఒక పార్క్‌ని కట్టించాలని విజ్ఞప్తి చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆత్రం సక్కు (ఆసిఫాబాద్): అధ్యక్షా, మా నియోజకవర్గంలోని వాంకిడి మండలంలో పుట్టినటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ ఈరోజు చనిపోవడం చాలా బాధాకరం. ఈ రాష్ట్రం, ఈ దేశం ఒక మంచి మహోన్నత నేతను కోల్పోయినందుకు విచారం వ్యక్తం చేస్తున్నాను. తన జాతి ఉద్యమం కోసం, అభివృద్ధి కోసం, హక్కుల కోసం ఆ ప్రాంత నైజాం సర్కారుకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. తెలంగాణ శాంతిని కోరుకొని, శాంతియుత ఉద్యమం ద్వారానే తెలంగాణా సాధించాలనే తపన కొండా లక్ష్మణ్ బాపూజీ గారికి ఉంది. అటువంటి మహోన్నత వ్యక్తి పుట్టిన రోజును ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకునే వాళ్లం. ఈ సంవత్సరం వాంకిడి మండల కేంద్రంలో వారి పుట్టీన రోజు సందర్భంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలను, ఆటల పోటీలను ఏర్పాటు చేసాము. కొండా లక్ష్మణ్ బాపూజీ ఎన్నో పదవులను అధిరోహించారు. ఆయన్ని ఒక ఉద్యమ నాయకుడిగా, ఒక జాతి నాయకుడిగా చూస్తున్నాము. జాతి కోసం, ఆ ప్రాంతం కోసం, ఆ ప్రాంత ప్రజల విముక్తి కోసం ఎంతో తపించారు. అటువంటి వ్యక్తి ఈ రోజు మన ముందు లేకపోవడం విచారకరం. పెద్దలు చాలా మంది మాట్లాడిన విధంగా వారి జ్ఞాపకార్థం రాష్ట్ర ప్రభుత్వం ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. వారి పేరు మీద ఒక ట్రస్ట్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలంటే, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృతనిశ్చయంతో కృషి చేయాలని కోరుతూ ముగిస్తున్నాను.

మ.1.20

శ్రీ కె.జానారెడ్డి (పంచాయతీరాజ్ మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖా మంత్రి ): అధ్యక్షా, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారు ఈ రోజు మరణించడం మనందరికీ దిగ్భ్రాంతి కలిగించింది. వారు చేపట్టిన కార్యక్రమాలు, చేసిన త్యాగాలను గురించి చాలా మంది సభ్యులు వివరించారు. ముఖ్యంగా పౌర ఉద్యమాలు మొదలుకొని వివిధ రకాల ఉద్యమాలు నిర్వహించారు. క్విట్ ఇండియా ఉద్యమం, స్వాతంత్ర్యోద్యమంతోబాటు రజాకార్ల మూకలను ఎదుర్కొనడానికి ఆయన కృషి చేశారు, ఎన్నో బాధలు పడ్డారు. స్వాతంత్ర్యానంతరం ఆయన పదవులు చేపట్టినా కూడా ప్రజలందరికి న్యాయం చేకూర్చాలని, సామాజిక న్యాయం కొరకు ప్రత్యేకంగా అట్టడుగు వర్గాల ప్రజలకు, చేనేత కార్మికుల గుర్తింపుకు ఆయన చేసిన అవిరళ కృషి అద్వితీయం. ఆ విషయాలు అందరికీ తెలిసినవే. ఆ స్ఫూర్తితో అనేకమంది ఆయా

వర్గాలకు చెందిన యువకులు ఆయన కల్పించిన చైతన్యంతో, ప్రభావంతో సామాజిక న్యాయంకొరకు పోరాడుతున్నారు. ఆ క్రమంలో ఆయన వివిధ హోదాలలో సేవలు చేయడంతోబాటు పదవులు శాశ్వతం కాదు, కేవలం ప్రజల యొక్క అభీష్టం మేరకు పనిచేయాలనేది వారి ఆకాంక్ష. ఆ మేరకు ఆయన చేసిన పదవీత్యాగాలు ఆ తరవాత నిరంతరం పోరాటం, అంతకంటె మిన్నగా 97 సంవత్సరాల వయసులో ఏ మాత్రం మొక్కవోని ధైర్యంతో, దీక్షతో, తీవ్రమైన చలిలో కొత్త ఢిల్లీలో సత్యాగ్రహం చేయడంవలన జాతీయంగానే కాదు అంతర్జాతీయంగా కూడా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం ఆయన చేసిన సత్యాగ్రహం మరవరానిది. ఆ విధంగా ఆయన అనేకమంది యువకులకు స్ఫూర్తి కలిగించిన విషయం కూడా మరవరానిది. ప్రత్యేకంగా ఆయనలో గమనించదగినది, ఆయన అణగారిన జాతులకొరకు ప్రజాభీష్టంగా ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి పనిచేశారు. స్వాతంత్ర్య పిపాసియై వారు చేసిన కార్యక్రమాలు, త్యాగాలు అందిరికీ స్ఫూర్తిదాయకం, అది సమాజానికి అవసరం. అందుకు వారికి ఈ సందర్భంగా ఘనమైన నివాళులు అర్పించడంతోబాటు ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను. ఇప్పటికే ఒకరిద్దరు శాసనసభ్యులు తెలియజేసినట్లుగా ఆయన పోరాడిన తీరు, చేసిన కృషి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా సిద్ధించిన రోజే ఆయన ఆత్మకు పూర్తి శాంతి చేకూరుతుందని ఆశిస్తున్నాను. వారి కోరిక తప్పకుండా నెరవేరుతుందని నా విశ్వాసం. అదే సందర్భంలో ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. అనేక మంది పెద్దలు కోరినట్లుగా ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి అవసరమైన స్థలం కేటాయించి వారి గుర్తుగా, స్ఫూర్తిగా ఉంచడం సముచితం. జలదృశ్యం ప్రాంతంలో ఆయనకు ఇల్లు ఉండేది. కొండా లక్ష్మణ్ బాపూజీ ఇల్లు జలదృశ్యానికి సంకేతమని అందరికీ తెలిసిందే. జలదృశ్యంలోనే కొంత ప్రదేశం కేటాయించి ఆయన విగ్రహాన్ని ఏర్పాటుచేస్తే చాలా బాగుంటుందని నా సూచన. ఆ ప్రాంతంలో వీలుకాకపోతే మరొక చోటనైనా ఆయన గుర్తుగా తెలంగాణ ప్రాంత ప్రజల కొరకు విగ్రహం ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. ఆయన తెలంగాణ ప్రాంతీయుడైనప్పటికీ, తెలంగాణ పిపాసి అయినప్పటికీ సకల జనుల శ్రేయస్సు కోరే మానవతావాది అని కూడా మనం గుర్తించాలి. వారు ప్రజల హక్కుల కోసం పోరాడుతూనే వెనకుబడిన తెలంగాణ ప్రాంత అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టి సారించిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అందరివాడిగా గుర్తించాలని నేను కోరుతున్నాను. పోలీస్ లాంఛనాలతో వారి అంత్యక్రియలు పూర్తి చేయడం సబబు. ముఖ్యమంత్రిగారు ఆ విధంగా నిర్ణయం తీసుకోవడం సముచితం, అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.. మరొకసారి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు (లుంగలుర్తి)ః అధ్యక్షా, కొండా లక్ష్మణ్ బాపూజీ గారు మరణించడం చాలా బాధాకరం. ముఖ్యంగా మా నల్గొండ జిల్లా నుంచి వారు రెండుసార్లు శాసనసభ్యులుగా గెలిచి, మంత్రిగా విధులు నిర్వహించారు. ముఖ్యంగా గర్వించదగినది ఏమిటంటే తన ఆశయాన్ని సాధించుకోవడానికి తన సర్వస్వాన్ని త్యాగం చేసిన వ్యక్తి. ఏదో ఆశించి చేయడం వేరు, కానీ ఏమీ

ఆశించకుండా ఒక ఆశయసాధన కోసం పోరాటం చేయడం కొండా లక్ష్మణ్ బాపూజీ గారికే సాధ్యమైందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి. అంతే కాదు, వాస్తవంగా వారు చేసిన కృషి మరువరానిది. మా జిల్లా భువనగిరి ప్రాంతంలో వారు చేసిన సేవలను పెద్దలు, అప్పుడు వారితో పరిచయం ఉన్న వ్యక్తులు చాలా గొప్పగా చెప్పేవారు. ఏది ఏమైనప్పటికీ ఆరు నెలల క్రితం ఆయన తన 97 ఏళ్ల వయసులో ఢిల్లీలో తెలంగాణ సాధన కోసం చేసిన సత్యాగ్రహంలో నేను కూడా వారితోబాటు పాలుపంచుకోవడాన్ని నా అదృష్టంగా భావిస్తున్నాను. అటువంటి గొప్ప నాయకుని దగ్గర కూర్చొని ఆ కార్యక్రమంలో పాల్గొనే అదృష్టం నాకు కలిగింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించాలనే కోరికతో గట్టిగా పనిచేసిన వ్యక్తి. వారు చనిపోయారన్న వార్త విని చాలా ఆవేదన కలిగిందని తెలియజేస్తున్నాను. వారి విగ్రహాన్ని ఎక్కడో పెట్టవలసిన అవసరం లేదు, వారి విగ్రహాన్ని ఖచ్చితంగా జలదృశ్యం దగ్గర పెడితే గౌరవంగా ఉంటుంది. అపుడే పద్మశాలీలు, బడుగు బలహీన వర్గాలవారు సంతోషం వ్యక్తం చేసే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రభుత్వానికి వీలైతే ట్యాంక్‌బండ్ మీద గానీ, లేదంటే జలదృశ్యం వద్ద గానీ వారి విగ్రహం పెడితే బాగుంటుందని తెలియజేస్తున్నాను. వారు 98 ఏళ్ల వయసులో దేశ, రాష్ట్ర అభివృద్ధి కోసం ముందుకు సాగాలని వారు నిరంతరం ఆలోచించినందున వారి ఆలోచనా ధోరణిలో అందరూ కూడా ఆలోచించి వారి ఆశయ సాధనలో ముందుకు సాగాలని తెలియజేస్తున్నాను. 98 ఏళ్ల వయసు గల పెద్దాయన చేసిన త్యాగాలకు ఫలితం ఉండాలి కాబట్టి తెలంగాణ విషయంలో ముఖ్యమంత్రిగారు ఆలోచించి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి కొండా లక్ష్మణ్ బాపూజీ గారి ఆశయసాధన కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రకటించాలని ప్రకటన చేస్తే తప్పేమీ లేదు. కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల వ్యక్తి కావున వారిని గుర్తించవలసిన అవసరముంది. జలదృశ్యం వద్ద గానీ, ట్యాంక్‌బండ్‌పైన గానీ వారి విగ్రహం స్థాపించడమే కాకుండా వారి పేరుమీద మెమోరియల్ ఏర్పాటుచేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. వారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని, ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ టి.హరీశ్ రావుః అధ్యక్షా, ఈ రోజు కొండా లక్ష్మణ్ బాపూజీ గారి మరణం నిజంగా యావత్ తెలంగాణ పజానీకాన్ని, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని తీవ్రమైన దిగ్భ్రాంతికి లోనుచేసింది. ఒక గొప్ప పోరాటయోధుడిని ఈ రోజు తెలంగాణ ఉద్యమం కోల్పోయింది. ఆయన జీవితమంతా ఉన్నత సంప్రదాయాలకు, ఉన్నత విలువలకు కట్టుబడి పనిచేసిన వ్యక్తి.

మ.1.30

ఆయన బ్రతికున్నంత కాలం ఆయన ఆరోగ్యం కంటే కూడా తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు పైన, తెలంగాణా ప్రజల కష్టాల పైనే ఎక్కువగా ఆలోచించే వారు. 2001 వ సంవత్సరంలో చంద్రశేఖర్ రావు

గారు తెలంగాణా ఉద్యమం ప్రారంభించాలన్నప్పుడు ఎక్కడ ఆఫీసు పెట్టాలనే ప్రయత్నంలో మాకు ఎక్కడా సరియైన ఆఫీసు దొరకనప్పుడు, ఇదే జలదృశ్యంలో వారు నివాసం ఉండే వారు. ఆరోజు చంద్రశేఖర్ రావు గార్ని పిలిచి ఎక్కడో ఎందుకు, ఈ జలదృశ్యం లోనే మీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించండి అని తన ఇల్లును ఖాళీ చేసి పై పోర్షన్‌ని ఆరోజు టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కోసం ఇచ్చి వారు ఆశీర్వదించారు. ఆ విధంగా వారి ఆశీర్వాదంతోనే ఈరోజు తెలంగాణా ఉద్యమం కోసం టిఆర్ఎస్ పార్టీ రూపొందింది. దురదృష్టవశాత్తూ అప్పటి ప్రభుత్వం ఆ జలదృశ్యంను కూల్చివేయడం, పాపం వర్షం పడుతుంటే కట్టుబట్టలతో ఆ పెద్దాయన ఆటోలో ఆ జలదృశ్యం నుంచి బయటకు పంపివేయడం జరిగింది. దురదృష్టవశాత్తూ.....

(శ్రీ ఇ.దయాకరరావుచే అంతరాయం)

MR.SPEAKER : Let him complete. దయచేసి కూర్చోండి.

శ్రీ టి.హరీష్ రావు : ఉన్నది చెబితే వాళ్లకు ఉలికిపాటెందుకు? నేను చెప్పే అంశాన్ని వినాలి. సార్, నా సబ్‌మిషన్ ఏమిటంటే కట్టుబట్టలతో వారిని ఆరోజు అక్కడ నుంచి పంపించారు కాబట్టి......

(అంతరాయం)

నిజంగా ఎక్కడైతే ఆ జలదృశ్యం ఉందో అది ఇప్పుడు జల విహార్‌గా మారిపోయింది. సచివాలయం ఎదురుగా ఉంది కాబట్టి అక్కడ ఉండే పార్కుని వారి గౌరవార్ధంగా కొండా లక్ష్మణ్ బాపూజి పార్కుగా మార్చడం ద్వారా వారికి నిజమైన గౌరవం అందించిన వారమవుతాం. అందువలన ముఖ్యమంత్రి గారిని దయచేసి అ పార్కుని కొండా లక్ష్మణ్ బాపూజీ పార్కుగా మార్చాలని నేను కోరుతున్నాను. టాంక్‌బండ్ మీద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేయాలని కూడా నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. చివరిగా జానారెడ్డి గారు చెప్పినట్లు వారు స్వాతంత్ర్య సమరయోధులు, గాంధేయవాది, వందేమాతర ఉద్యమంలో పాల్గొన్న వ్యక్తి కాబట్టి పూర్తిగా అధికార లాంఛనాలతో వారి అంత్యక్రియలు జరపాలని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. టిఆర్ఎస్ పార్టీ పక్షాన, నా పక్షాన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాను.

శ్రీ ధర్మాన కృష్ణదాసు (నర్సన్నపేట): అధ్యక్షా, ఈరోజు వెనుకబడిన తరగతుల వర్గాల వారికి ఆదర్శనాయకుడిగా అందరి మన్ననలు పొందినటువంటి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి మరణం చాలా దిగ్భ్రాంతి కలిగించింది. సుదీర్ఘ కాలం సుమారు 96 సంవత్సరాలు బడుగు బలహీన వర్గాల కోసం, అన్ని వర్గాల ప్రజల కోసం, అందరికీ ఆదర్శవంతమైన నాయకుడిగా పనిచేసిన వ్యక్తి. విలువలకు, సాంప్రదాయాలకు గౌరవం ఇచ్చి తెలంగాణా ప్రాంత అభివృద్ది కోసం అన్ని వర్గాల వారితో కలిసి పనిచేస్తూ సామరస్యపూర్వకంగా శాంతియుతంగా ప్రత్యేక రాష్ట్రం సాధించాలనే వ్యక్తిత్వం ఉన్నటువంటి మంచి

నాయకునిగా, గౌరవం పొందిన వ్యక్తిగా అందరూ కొండా లక్ష్మణ్ బాపూజీ గారిని కీర్తిస్తారు. నాకు ఉన్న తక్కువ అనుభవంతో ఈ సభలో పెద్దలు మాట్లాడిన మాటలతో నేను ఏకీభవిస్తూ మా పార్టీ తరపున లక్ష్మణ్ బాపూజీ స్మృతికి చిహ్నంగా రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా నిర్మాణం చేయాలని కోరుకుంటున్నాను.

వెనుకబడిన వర్గాల వారందరికీ ఆదర్శవంతమైన నాయకుడిగా ఉన్నటు వంటి ఆయన మా అందరికీ ఒక ఆదర్శవంతమైన నాయకుడిగా మేము భావిస్తున్నాం. చేనేత కార్మికుల కోసం గానీ, ఇతర బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన కృషి చేసి వారి అభివృద్ధిని నిరంతరం ఆకాంక్షించిన మంచి వ్యక్తిగా, మంచి నాయకునిగా అనేక పదవులను చేపట్టి కూడా ఒక ఆదర్శవంతమైన రాజకీయ నాయకునిగా, ఆదర్శవంతమైన వ్యక్తిగా కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జీవితం ఒక ఆదర్శవంతమైనదిగా నేను భావిస్తున్నాను. మా పార్టీ తరపున ఆయన మరణానికి వారి కుటుంబానికి తీవ్రమైన సంతాపాన్ని తెలియచేస్తున్నాను. ఆయనకు గుర్తుగా ప్రభుత్వం ఏదైనా నిర్మాణాన్ని చేయాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ వై. శ్రీనివాస రెడ్డి (మహబూబ్‌నగర్)ః ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారు ఈరోజు పరమపదించడం మనందర్నీ తీవ్రమైన దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ రోజు ఒక మానవతామూర్తి గానే కాదు, అసలు సిసలైన గాంధేయవాదిగా మన మధ్యన నడచిన గొప్ప మనిషి. నైరాశ్యంలో ఉన్నప్పుడు కూడా వారితో మాట్లాడితే మళ్లీ వెయ్యేనుగుల బలం ఇచ్చిన స్ఫూర్తి వారిది. ఎన్నో సంవత్సరాలుగా తెలంగాణా ప్రజల ఆకాంక్షను సజీవంగా ఉంచిన మహనీయుడు. ఇటువంటి మహా మనిషి , ఇటువంటి గాంధేయవాది, తెరచిన పుస్తకం లాగా రాజకీయ జీవితాన్ని సాగించిన మంచి మనిషి మన మధ్యలో ఉన్నాడంటే భావితరాలు ఆశ్చర్యపోయే విధంగా వారి రాజకీయ జీవితం గడచింది. వారి జీవితం మనందరికీ స్పూర్తి కావాలి. స్వచ్ఛమైన వారి రాజకీయ జీవితం మనందరికీ ఆదర్శం కావాలి. అటువంటి మహా మనిషికి ఈరోజు సభ అంతా ఘనమైన నివాళి అర్పిస్తున్నందుకు ఆనందపడుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ వారి స్మారక చిహ్నాన్ని ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో రెండెకరాల స్థలంలో కేటాయించి మొత్తం ఆంధ్రప్రదేశ్ ప్రజలు వారి చరిత్రను గుర్తుంచుకునే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సవినయంగా మనవి చేస్తున్నాను.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి)ః అధ్యక్షా, ఇవాళ మన రాష్ట్రం ఒక మహాయోధుణ్ణి కోల్పోయింది. బహుశా ఆ తరానికి చెందిన స్వాతంత్ర్య సమర యోధుల్లో ఇప్పటిదాకా రాజకీయంలో, ప్రజా జీవనంలో కీలక పాత్ర వహిస్తున్న వారిలో పూజ్యులు కొండా లక్ష్మణ్ బాపూజీ గారే చివరి మనిషై ఉంటారు. ఆయన పూర్ణ జీవితాన్ని గడిపారు. జీవితమంతా నమ్మిన లక్ష్యాల కోసం రాజీలేని, అలుపెరుగని పోరాటం చేసారు. మరణించే దాకా కంఠంలో గాంభీర్యం తగ్గలేదు. భావాల్లో స్పష్టత

పోలేదు. మస్తిష్కంలో చురుకుతనం తగ్గలేదు. ఆయన ఒక అసాధారణమైన వ్యక్తి. స్వాతంత్ర్య పోరాటంలో హైదరాబాద్ విముక్తి పోరాటంలో కీలక పాత్ర వహించి ఈ దేశ ఐక్యత కోసం పోరాడిన మహాయోధుల్లో ఆయన ఒకరు. అణగారిన వర్గాల కోసం, బలహీన వర్గాల కోసం ప్రధానంగా తన మూలాలను విస్మరించకుండా చేనేత రంగం కోసం నిరంతరం పోరాడిన మహా మనీషి, పూజ్యులు కొండా లక్ష్మణ్ బాపూజి గారు. నిజాయితీ, దేశభక్తి, మానవవాదం, అణగారిన వారి అభివృద్ధి, సామాజిక న్యాయం నిరంతరం వీటి కోసం పరితపించిన వ్యక్తి. తెలంగాణా ప్రజల ఆకాంక్షల కోసం వాటికనుగుణంగా సమగ్రమైన, సామరస్యమైన పరిష్కారంలో భాగంగా సామాజిక తెలంగాణా కావాలని చివరి క్షణం దాకా వయోభారాన్ని కూడా విస్మరించి ఆయన పోరాడారు. మన మధ్య ఉన్న వారిలో ఆ తరానికి చెందిన చివరి నాయకుడు ఆయన. వయోభారంతో నిమిత్తం లేకుండా ఈ రాష్ట్ర ప్రజల్లో ఎంతో చైతన్యాన్ని, ఆలోచనను పెంచిన మనిషి. ఆ మహా మనీషికి, గొప్ప నాయకుడికి లోక్‌సత్తా పార్టీ తరపున, నా తరపున, సభలో మిగిలిన పక్షాలతో బాటు గుండె లోతుల్లో నుంచి నివాళులు అర్పిస్తూ, ఈ రాష్ట్రంలో అన్ని పార్టీలు ఏకీభావంతో ఉన్నారు కాబట్టి ఆయనకు సముచితమైన స్మృతి చిహ్నాన్ని ఏర్పరచి, గొప్ప నాయకత్వం అనేది ఈరోజుల్లో కూడా ఇంకా ఇటీవలి కాలం వరకూ ఉందన్న విషయాన్ని మన ప్రజలకు చెప్పి, విలువలతో కూడిన నాయకత్వం గతించినది కాదు, భవిష్యత్తులో రాబోతుందనే విశ్వాసం కలిగించే ఏర్పాటును చేయాలని కోరుతూ వారి స్మృతికి అంజలి ఘటిస్తూ నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.40

శ్రీ బస్వరాజు సారయ్య (వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా మంత్రి)ః అధ్యక్షా, ఈ రోజు పూజ్యులు కొండా లక్ష్మణ్ బాపూజీ గారి మరణవార్త తెలియగానే ఈ రాష్ట్రంలో వున్నటువంటి వారు ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలోని తెలంగాణావాదులు, బడుగు, బలహీన వర్గాల వారంతా కూడా దిగ్భ్రాంతి చెందడం జరిగింది. అంతే కాకుండా ఈ రోజు నాకు ఒక సంఘటన గుర్తుకొస్తోంది. 1969 నాటి తెలంగాణా ఉద్యమంలో ఈ రాష్ట్ర మంత్రిగా వారు రాజీనామా ఇచ్చిన తరువాత వరంగల్ నగరానికి వచ్చారు. ఆ సందర్భంలో ఆనాడు నేను తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షునిగా వున్నటువంటి రోజుల్లో, వాళ్లకు స్వాగతం చెప్పే కార్యక్రమంలో భాగంగా వరంగల్ టౌన్ హాల్‌లో మేం పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించినప్పుడు వారు ఒక మాట చెప్పారు. "తెలంగాణా సాధన కొరకు ఈ రోజే నేను శపథం చేస్తున్నాను. తెలంగాణా వచ్చే వరకు నేను అసెంబ్లీలో అడుగుపెట్టను" అని అన్నారు. "ఇందిరాగాంధీ గారి ద్వారా నేను తెలంగాణాను తప్పకుండా సాధించి తీరుతాను" అని శపథం చేస్తూ ఆనాడు మా విద్యార్థి సంఘ సమావేశంలో చెప్పిన మాట నాకిప్పటికీ గుర్తొస్తుంది. వాస్తవంగా ఆయనకి గాంధీయవాది అయిన ఇందిరాగాంధీ గారి పట్ల ప్రేమ, ఆప్యాయత ఆ రోజున బాగా వుండేది. అప్పుడు మేమంతా చిన్న

పిల్లవాళ్లం. నేను 9 వ తరగతి చదువుతున్నాను. ఇందిరాగాంధీ గారు ఎవరనే విషయమై అప్పుడు మాకంత జ్ఞానం లేదు.

ఆనాడు కొండా లక్ష్మణ్ బాపూజీ గారు చేనేత కార్మికులకు, చేనేత వర్గాలకు ఎన్నో పథకాలు చేపట్టడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీ పేరుతో కూడా పథకాలు చేపట్టడం జరిగింది. ఈనాడు ఈ రాష్ట్రంలో వున్న బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమం కొరకు, వారి అభివృద్ధి కొరకు ఎంతో సేవ చేసిన నాయకుడు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకై వారు అహర్నిశలు కష్టపడి పనిచేశారు. వారి సూచనలు, సలహాల మేరకు పెద్దలు పని చేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలంటే ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా మిగిలింది. తప్పకుండా తెలంగాణాను సాధిస్తామనే విశ్వాసం, నమ్మకం నాకుంది. గౌరవ ముఖ్యమంత్రి గారికి ఈ వేదికగా అప్పీల్ చేస్తున్నాను. బడుగు, బలహీన వర్గాల వారి కొరకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. ఏదో ఒక పథకానికి కొండా లక్ష్మణ్ బాపూజీ గారి పేరు పెట్టాల్సిందిగా ఈ సభ నుండి గౌరవ ముఖ్యమంత్రి గారిని వేడుకుంటూ, ఈ అవకాశం కల్పించిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. జై హింద్.

శ్రీమతి డా.జి. కుతూహలమ్మ (గంగాధర నెల్లూరు)ః అధ్యక్షా, బడుగు, బలహీన వర్గాల నుండి వచ్చిన పూజ్యులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి మరణం చాలా విచారకరం. తెలంగాణాకు సంబంధించి వారితో చాలా అనుబంధం వున్న సభ్యులు మాట్లాడారు. వారి గురించి నాకు ఎక్కువగా తెలియదు. కానీ, వారు మాట్లాడిన తీరును బట్టి దేశ స్వాతంత్ర్యం కోసం, రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాష్ట్ర ప్రజల కోసం, ఆ ప్రాంత అభివృద్ధి కోసం పాటు పడిన వ్యక్తిని అన్ని తరగతుల వారు, అన్ని వర్గాల వారు స్ఫూర్తిగా తీసుకోవాలి. అంత పెద్ద వయస్సులో కూడా వారు పోరాట పటిమ తగ్గకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేసి అందరికీ స్ఫూర్తి దాతగా మిగిలారు. అందుచేత ఆయన్ని స్ఫూర్తిగా తీసుకుని రెండు మాటలు మాట్లాడాలని నేను మీ దగ్గర అవకాశం తీసుకున్నాను. ఈ సందర్భంగా వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలిగించాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, నాకు మాట్లాడేందుకు అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి (కొడంగల్) ః అధ్యక్షా, కొండా లక్ష్మణ్ బాపూజీ గారి మరణం ప్రజాస్వామ్యవాదులందరికీ తీరని లోటు. ఎందుకంటే ప్రజలే కాదు, పాలకులు కూడా ప్రజాస్వామ్యయుతంగా నిర్ణయాలు తీసుకోవాలని, అప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని చెప్పిన మహానుభావుడు ఆయన. వారు నివసిస్తున్న ఇంటికి సంబంధించి గతంలో ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ఆనాడు నిర్ణయం తీసుకోవడం జరిగిందే తప్ప, ఆ నిర్ణయంలో వ్యక్తిగతమైన ఆలోచన గాని, వ్యక్తిగతమైన కక్ష గాని, ఇతరత్రా సందర్భాల్లో తీసుకున్న నిర్ణయం మాత్రం కాదు. సుప్రీంకోర్టు

జడ్జిమెంటు మేరకు ఆనాడు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దయచేసి, ఇలాంటి సందర్భాల్లో అలాంటి అంశాలను చర్చకు తీసుకురావడం గాని, అలాంటి కాంట్రవర్సీకి తెరలేపడం గాని ఎవ్వరికీ కూడా భావ్యం కాదు. ఏదేమైనా ప్రజాస్వామ్యవాదులమైన మనమందరం, ఈ సభలోకి వచ్చే వ్యక్తులందరం సందర్భాన్ని బట్టి, సమయాన్ని బట్టి చర్చించవలసిన అవసరమున్నది. అందరి సలహాలను గాని, సూచనలను గాని, లేకపోతే ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తిని గాని ముఖ్యమంత్రి గారు దృష్టిలో పెట్టుకుని ఖచ్చితంగా జలదృశ్యంలోనే వారి విగ్రహాన్ని పెట్టడంతోబాటు, వారి జ్ఞాపకార్థంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏదైనా సంక్షేమ కార్యక్రమం చేపట్టడం గాని చేయాలి. ఎందుకంటే పాలితులుగా వున్న వాళ్లని పాలకులుగా చేయాలని వారు ఏదైతే కలగన్నారో దానికి సంబంధించిన అంశాల మీద ప్రభుత్వం పాజిటివ్‌గా నిర్ణయం తీసుకుని, సభ మొత్తం ఏకగ్రీవంగా వెలిబుచ్చిన అభిప్రాయాలను గౌరవిస్తూ ముఖ్యమంత్రి గారు ఒక నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. ఏదేమైనా వారి కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చాలని తెలుగుదేశం పార్టీ పక్షాన, అలాగే వ్యక్తిగతంగా కూడా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కె. కమల (మంగళగిరి)ః అధ్యక్షా, పూజ్యులు కొండా లక్ష్మణ్ బాపూజీ గారి గురించి సభలో ఇంతమంది పెద్దలు మాట్లాడిన తరువాత ఇంతకు ముందు నాకు తెలియని కొన్ని విషయాలు ఇప్పుడు నాకు తెలిశాయి. పద్మశాలీ సంఘాల తరపున ఎన్నో మీటింగ్‌ల్లో ఆయన పాల్గొన్నప్పుడు, నాక్కూడా వారితోపాటు ఆ మీటింగుల్లో పాల్గొనే అవకాశం కలిగింది. అప్పుడు చాలా సందర్భాల్లో ఆయన ఏమన్నారంటే – 'మనం నమ్ముకున్న సిద్ధాంతాల కోసం పనిచేయాలమ్మా, పదవులు ముఖ్యం కాదు ' అని ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. అదే విధంగా ఈ నెల 27వ తారీకున ఆయన పుట్టిన రోజుని ఘనంగా నిర్వహించడం కోసం ప్రాంతాలకు అతీతంగా మమ్మల్ని పిలవడం జరిగింది. ఈ రోజున వారు నమ్ముకున్న సిద్ధాంతాల కోసం పదవుల్ని త్యాగం చేశారు. ఒక్క తెలంగాణా రాష్ట్ర సాధన కోసమే కాకుండా, రాష్ట్రంలో ప్రజలందరూ కూడా సమైక్యంగా వుండాలని, కొట్టుకోకూడదని, ఒకరి భావాలను మరొకరు గౌరవించుకుంటూ అందరం కలిసికట్టుగా అన్నదమ్ముల్లాగా మెలగాలనే సందేశాన్ని మాకు అందించారు. కాబట్టి, వారిని ఆదర్శంగా తీసుకుంటూ, మున్ముందు భవిష్యత్ తరాల వారు కూడా వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరుకుంటున్నాను. వారి గుర్తుగా ప్రభుత్వం ఏదైనా స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేయాలని పెద్దలందరూ కోరడం జరిగింది. అదేవిధంగా నేను కూడా కోరుతున్నాను. అన్ని లాంఛనాలతో అంత్యక్రియలు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి ఆ భగవంతుడు ఆత్మస్థయిర్యం కలుగజేయాలని కోరుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

డా. జె. గీత ః అధ్యక్షా, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఇక లేరనే వార్త వినగానే చాలా బాధ వేసింది. అలాంటి వ్యక్తులు అరుదుగా పుడతారు. ఇలాంటి వాళ్లు తప్పకుండా అమరజీవులు, చిరస్మరణీయులు. అటువంటి వారి జీవితమే మనందరికీ ఒక ఆదర్శంగా నిలిచిపోతుంది. ఇలాంటి వ్యక్తి మన రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టంగా భావించాలి. క్రమశిక్షణకు మారు పేరు కొండా లక్ష్మణ్ బాపూజీ గారు. 98 సంవత్సరాల వరకు కూడా మంచి ఆరోగ్యంతో వున్నారని, నిన్ననే ఎవరితోనో మాట్లాడారని కూడా కొందరు చెప్పారు. వారి పుట్టిన రోజును జరుపుకోవడానికి కూడా ఆయన సన్నాహకాలు చేస్తున్నారంటే వారెంత ఆరోగ్యంగా వున్నారనేది తెలుస్తోంది. చివరి దశ వరకు కూడా పోరాట పటిమతో వారు నమ్ముకున్నటువంటి సిద్ధాంతాలకు కట్టుబడిన వ్యక్తి కాబట్టి మనందరం కూడా ఈ రోజు స్మరించుకోవడం మన భాగ్యంగా భావిస్తున్నాను.

నాకు వారితో వున్న అనుబంధమెలాగంటే – మా తల్లిగారైన శ్రీమతి జి. ఈశ్వరీ బాయి గారు వారికి సమకాలీకులు. తెలంగాణా పోరాటంలో కలిసి పోరాడినటువంటి వారు కావడం చేత వారి మీద నాకు ఉన్నటువంటి మమకారం, ఆత్మీయత నన్ను ఈ రోజు కలిచి వేసింది. ఇలాంటి వాళ్లు మనందరికే కాదు, ఈ తరానికే కాదు, రానున్న తరాల వారికి కూడా ఆదర్శప్రాయంగా వున్న మహనీయులు. తప్పకుండా ముఖ్యమంత్రి గారు తగు చర్యలు తీసుకుని ఈ మహనీయుని జ్ఞాపకార్థం ఏదన్నా చేస్తారన్న నమ్మకం నాకు ఉంది. పార్టీలకు అతీతంగా ఈ రోజు మనం వారిని గుర్తు చేసుకోవడం ద్వారా భగవంతుడు వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని కోరుకుంటూ, వారి కుటుంబానికి మనందరి ప్రగాఢ సంతాపాన్ని తెలియపరుస్తూ ప్రభుత్వ లాంఛనాలతో వారి అంత్యక్రియలు జరగాలని కోరుకుంటున్నాను.

మ.1.50

శ్రీ జూపల్లి కృష్ణారావు (కొల్లాపూర్)ః కీర్తి శేషులు కొండా లక్ష్మణ బాపూజీ గారు లేని లోటు తీరనిది. ఎందుకంటే 98 సంవత్సరాల వయస్సులో కూడా ఒక లక్ష్య సాధన కొరకు జీవితాంతం నిరంతరం కృషి చేసిన ఒక మహా వ్యక్తి. ఈనాడు జరుగుతున్న తెలంగాణా ఉద్యమంలో యావత్ తెలంగాణ నాలుగున్నర కోట్ల మంది ప్రజానీకానికి స్పూర్తిదాత. ఈ వయస్సులో కూడా, ఈ మధ్య కాలంలో ఢిల్లీకి వెళ్లి అక్కడ పాదయాత్ర చేసి సత్యాగ్రహం చేసిన వ్యక్తి. ఒక రోజు ప్రత్యేకంగా వారి ఇంటికి టిఫిన్‌కి పిలిచి వారి భావాలను పంచుకొని, తెలంగాణ రాష్ట్రం సాధించాలంటే వారి యొక్క ఆలోచనా విధానాన్ని చెప్పడం జరిగింది. వారు మా అందరికీ స్పూర్తి ప్రధాత. కొండా లక్ష్మణ బాపూజీ గారికి నిజమైన నివాళిని అర్పించడమంటే తెలంగాణా రాష్ట్రం సాధించిపెడితేనే వారికి నిజమైన నివాళి. ఈనాడు ఉన్న రాజకీయ తరం వారినే స్పూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. వారికి నిజమైన నివాళిని అర్పించడం కొరకు మాటల ద్వారా కాకుండా ప్రక్రియ ద్వారా, చేతల ద్వారా, కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం ద్వారా

ఈ లక్ష్యన్ని సాధించి వారికి నిజమైన నివాళిని అర్పించాలని తమరి ద్వారా ఈ సభకు విజ్ఞప్తి చేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తూ, ట్యాంక్‌బండ్ పైన విగ్రహావిష్కరణ మరియు వారి జ్ఞాపకార్థం ఒక మెమోరియల్‌ను కూడా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ లాంచనాలతో వారికి అంత్యక్రియలను జరిపించాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.ఎస్.వేణుగోపాల చారి (ముథోల్)ః గౌరవ స్పీకర్ గారికి, మా జిల్లాలో మారుమూల ప్రాంతమైన వాంకిడి మండలంలో జన్మించి రాష్ట్ర స్థాయిలో, ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా క్యాబినెట్ మంత్రిగా సేవ చేసి గతంలో తెలంగాణ ఉద్యమం జరిగినప్పుడు క్యాబినెట్ మంత్రిగా ఉండి పదవిని త్యజించి " తెలంగాణా వచ్చేంత వరకు ఈ అసెంబ్లీలో అడుగుపెట్టను " అని చెప్పిన గొప్ప పోరాట యోధుడు. గతంలో స్వాతంత్ర్య సమరంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని విదేశీ వస్త్రాలను బహిష్కరించమని చెప్పిన మహా మనిషి . అటువంటి పోరాట యోధుడు 98 సంవత్సరాల వయస్సు వచ్చినప్పటికీ, పెద్దలందరు చెప్పినట్లు, ఇరవై నుంచి ఇరవై అయిదు మంది స్వాతంత్ర్య సమరయోధులతోటి ఢిల్లీలో పాదయాత్రను నిర్వహించి, ఇండియా గేట్ వద్ద పాదయాత్ర నిర్వహించి, నిరాహార దీక్షను చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వంలో కదిలికను కూడా తీసుకువచ్చారు. అటువంటి మహామనిషి మరో అయిదారు రోజుల తర్వాత పుట్టిన రోజును కూడా జరుపుకోవాల్సి ఉంది. గతంలో తెలంగాణా కొరకు అన్నదమ్ములుగా ఈ ప్రాంతం విడిపోవాలని చెప్పి సీమాంధ్ర నాయకులను ఇంటికి పిలిపించి లైజనింగ్ చేసిన మహా మనిషి. అటువంటి వ్యక్తి ఈ రోజు చనిపోవడం ఈ ప్రాంతానికి తీరనిలోటు. తెలంగాణా ప్రాంతంలో ఈ మధ్య కాలంలో ఆచార్య జయ శంకర్ గారు ఉద్యమాలను నెలకొల్పారు. అటువంటి నేపథ్యంలో కొండా లక్ష్మణ బాపూజీ గారు కూడా రాష్ట్ర స్థాయిలో దేశ స్థాయిలో ఒక సంఘటిత శక్తిగా పోరాడిన మహా మనిషి . అటువంటి వ్యక్తి కుటుంబానికి భగవంతుడు మానసిక స్థైర్యాన్ని కల్పించాలని ఈ సందర్భంగా కోరుతూ, లుంబినీ పార్కుకు శ్రీ కొండా లక్ష్మణబాపూజీ గారి పేరు పెట్టాలి, అదే విధంగా ట్యాంక్ బండ్ మీద కొండా లక్ష్మణ బాపూజీ గారి విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరుతున్నాను. గత నాలుగు రోజులుగా శాసనసభ సమావేశాలు వాయిదాల సమావేశాలుగా జరుగుతున్న విషయం మనందరికీ తెలుసు. మరి ఆయన జీవితానికి నిజమైన నివాళిని అర్పించాలంటే గౌరవనీయులైన నారా చంద్రబాబు నాయుడు గారు ఏదైతే చెప్పడం జరిగిందో, దానిని శ్రీ డి. శ్రీధర్ బాబు గారి ద్వారా ముఖ్యమంత్రి గారు ఒప్పుకోవడం జరిగింది. కనుక ఆయన జీవితానికి ఈ ప్రాంతంలో నిజంగా నివాళులు అర్పించాలంటే తెలంగాణ తీర్మానాన్ని కూడా ఏర్పాటు చేసి సభ్యులందరికీ విప్ జారీ చేస్తే ఆయన కుటుంబానికి నిజమైన నివాళిని అర్పించిన వారవుతారు. దీని కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ ప్రతిపక్ష నాయకులు గారు చొరవ చూపాలని ఈ సందర్భంగా కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుతున్నాను.

శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి)ః ఆచార్య కొండా లక్ష్మణ బాపూజీ గారు స్వాతంత్ర్య సమరయోధుడు, క్విట్ ఇండియా మూవ్‌మెంట్‌లో పాల్గొన్న వ్యక్తి. రాష్ట్ర రాజకీయల్లో సుదీర్ఘ కాలం ఎమ్మెల్యేగా మంత్రిగా డెప్యూటీ స్పీకర్‌గా పని చేసిన వ్యక్తి. "నమ్మిన సిద్ధాంతం కోసం – చెప్పిన మాట కోసం" పదవులను త్యాగం చేసి జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం చేసిన వ్యక్తి. రెండ్రోజుల ముందే వచ్చి కలుస్తానని మనిషిని పంపిస్తే అంత పెద్ద వ్యక్తి మీరెందుకు రావడం నేనే వస్తానని చెప్పి పంపించడం జరిగింది. దురదృష్టం ఈ రోజు వారు మన మధ్యలో లేరు. ఆయన అఖిల భారత పద్మశాలి సంఘాన్ని ఏర్పాటు చేసి పద్మశాలిలకు ఎంతో సేవ చేయాలి, వారి జీవితానికి ఒక పరమార్థాన్ని, ఒక మార్గాన్ని చూపించాలని కష్టపడి పని చేసిన వ్యక్తి. బీసీ వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి. ఆయన జీవితాంతం కూడా ఆయన ఆశయం కోసం పదవులను వదులు కున్న విషయాన్ని మనం గుర్తు పెట్టుకోవాలి. పదవి కంటే నమ్మిన సిద్ధాంతమే ముఖ్యమని చాటి చెప్పిన మహనీయుడు ఆయన. వారి గౌరవార్థం ఖచ్చితంగా ఒక స్ట్యాట్యూ ఒక మంచి స్థానాన్ని చూసి ప్రతిష్టించడం జరుగుతుంది. దానితో పాటు వారి గౌరవానికి తగినట్లు ఒక చిహ్నంగా ఒక మెమోరియల్‌ను కూడా సిటీలో ఏర్పాటు చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా వారికి పోలీసు గౌరవ వందనంతో అంత్యక్రియలు జరిపి, ప్రభుత్వం ఈ హౌస్ అంతా కూడా వారి పట్ల రాష్ట్రానికి పట్ల వారు చేసిన సేవలకు గానీ, దేశానికి వారు చేసిన సేవలకు గానీ ఖచ్చితంగా ఎల్లప్పుడు రాబోయే తరాలకు గుర్తుండే విధంగా మనం ఏదో ఒకటి చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని నేను భగవంతుండ్ని ప్రార్థిస్తున్నాను.

MR. SPEAKER:Now, the House is adjourned to meet again at 9-00 AM tomorrow.

**(The House then adjourned at 1-56 PM to meet again at 9.00AM, on Saturday, the 22nd of September 2012)**